


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


తలా ఆగయా..




సంపుటి : 14 | సంచిక : 108 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 17-04-2026 | పేజీలు :12 | వెల :03/-


# కింగ్స్ అజేయంగానే

## -పంజాబ్‌కు నాలుగో విజయం

-ముంబైకి తప్పని ఓటమి

-క్వింటన్ డికాక్ శతకం వృథా

-రాణించిన ప్రభ్‌సిమ్రన్, శ్రేయాస్



ఐపీఎల్-19లో ఓటమన్నదే లేకుండా ఆడుతున్న పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర కొనసాగించింది. బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు తోడు టాపార్డర్ బ్యాటర్ల బాదుడుతో ఆ జట్టు ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసి సీజన్‌లో నాలుగో విజయాన్ని నమోదుచేసింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది.

## డ్వాక్రాలకు ఆర్థిక సాధికారత

మహిళల ఆర్థిక సాధికారితకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నది. ముఖ్యంగా డ్వాక్రా సంఘాల సభ్యులు ఆర్థికంగా స్థిరపడాలన్న ఉద్దేశంతో స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు విరివిగా రుణాలు మంజూరు చేయిస్తున్నది. స్త్రీనిధి పథకం కింద జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు గత ఆర్థిక సంవత్సరంలో రూ.224.45 కోట్ల రుణాలు మంజూరు చేయగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వంద శాతం పెంచి రూ.450 కోట్ల రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది.

మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తును కొనసాగించేలా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఆదేశాలు ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను వివేకా కూతురు సునీతా రెడ్డి దాఖలు చేశారు. కొన్ని కోణాలపై సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయలేదని, పలు అనుమానాలకు సమాధానాలు రాలేదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. సునీతా రెడ్డి తన పిటిషన్‌లో కీలక విషయాలను పేర్కొన్నారు. పలు సందేహాలకు సీబీఐ దర్యాప్తులో సమాధానం రాలేదని తెలిపారు.



# వివేకా కేసులో కొత్త మలుపు

## -హైకోర్టులో సునీతారెడ్డి పిటిషన్

ఈ కేసులోని కొన్ని అనుమానాస్పద అంశాలను విస్మరించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అందువల్ల సీబీఐ కోర్టు ఉత్తర్వులను రద్దు చేసి, కేసులో ఇంకా స్పష్టత లేని అంశాలపై మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించాలంటూ ఆమె హైకోర్టును అభ్యర్థించారు. నేడు విచారణ.. ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోంది. కోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై రాజకీయ, న్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. వివేకానంద రెడ్డి హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ తాజా పిటిషన్‌తో వివేకా కేసు దర్యాప్తు మరింత కీలక మలుపు తిరిగే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. కోర్టు నిర్ణయం ఈ కేసు తదుపరి దశను నిర్దేశించనుంది.

## ఏపీకి 38 -తెలంగాణకు 26 లోక్‌సభ స్థానాలు



లోక్‌సభలో మహిళల రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ అంశంపై తీవ్ర చర్చ జరుగుతున్న వేళ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ప్రచారం తప్పని, డీలిమిటేషన్ వల్ల ఆ రాష్ట్రాలకు తగిన రీతిలో సీట్లు పెరుగుతాయని వివరించారు .

## భారత్ -ఆస్ట్రియా మధ్య నవశకం



ప్రధాని మోదీతో ఛాన్సలర్ స్టాకర్ భేటీ..

ఐరోపా వెలుపల తొలి పర్యటనకు భారత్‌ను ఎంచుకున్న ఆస్ట్రియా ఛాన్సలర్. నాలుగు దశాబ్దాల తర్వాత భారత్‌లో ఆస్ట్రియా దేశాధినేత పర్యటన. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో బలపడనున్న సంబంధాలు .

## రాష్ట్రానికి 20లక్షల సోలార్ కనెక్షన్‌లు



పీఎం సూర్యఘర్ పథకంలో మన రాష్ట్రానికి 20లక్షల కనెక్షన్‌లు మంజూరయ్యాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని మల్లంపేట గ్రామ ఎస్సీ కాలనీలో 44 గృహాలకు మంజూరైన ఉచిత సోలార్ యూనిట్లను సోమవారం ఆయన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి ప్రారంభించారు.

మల్లంపేటలో ఎస్సీ లబ్ధిదారుడి గృహంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, టీడీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మి పీఎం సూర్యఘర్ పథకం కింద మంజూరు.

## వారికి భయం పోయింది

-శశికళ ఆవేదన...



అన్నాడీఎంకే అధినేత్రి జయలలిత బతికున్నంతవరకూ పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ ఆమెను చూస్తేనే భయంతో వణికిపోయేవారని, ఆ తరువాత తాను జైలుకు వెళ్లడంతో వారిలో భయం పూర్తిగా పోయిందని ఆలిండియా పురట్చితలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం నాయకురాలు శశికళ ఆవేదన వ్యక్తం చేశారు.

# అమిత్ షా వర్సెస్ అఖిలేశ్

## -లోక్‌సభలో వాడీవేడి చర్చ



మహిళా రిజర్వేషన్, రాజ్యాంగ సవరణ బిల్లులపై లోక్‌సభలో నేడు సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, హోం మంత్రి అమిత్ షాల మధ్య వాడీ వేడి చర్చ జరిగింది. ఈ ప్రక్రియను జనగణనతో ప్రారంభించాలని అఖిలేశ్ యాదవ్ సూచించారు. కుల గణనను కేంద్రం పట్టించుకోవట్లేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌పై కేంద్రం దూడుకులో అర్థం ఏమిటని ప్రశ్నించారు. 'మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రం ఎందుకు తొందర ప్రదర్శిస్తోంది. మహిళా రిజర్వేషన్‌కు తన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. డీలిమిటేషన్ ద్వారా రిజర్వేషన్ అమలును వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

## తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ విషం-కేటీఆర్



ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి: కేటీఆర్ డిమాండ్ పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై భారతీయ జనతా పార్టీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని, ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్ -పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఖండిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదే పదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య కొత్త రైళ్లు



కేంద్ర రైల్వే శాఖ కీలక నిర్ణయం..

నర్సాపురం -చర్లపల్లి మధ్య వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం. కాకినాడ -లింగంపల్లి సర్వీసు ప్రయాణికుల రద్దీ మరియు పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రెండు కొత్త వారపు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు దక్షిణ మధ్య రైల్వేకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే నడుస్తున్న కొన్ని ప్రత్యేక రైళ్లను క్రమబద్ధీకరించడంతో పాటు, మరికొన్ని కీలక రైళ్ల సేవలను పొడిగిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ మరింత మెరుగుపడటమే కాకుండా, ప్రయాణ సమయం కూడా ఆదా కానుంది..

# సీఎం చంద్రబాబు 23న రాక

అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో విస్తరించిన ప్రత్యేక ఆర్థిక మండలిలో మరో భారీ పరిశ్రమ ఏర్పాటు కానున్నది. రాంబిల్లి మండల పరిధిలోని జడ్.చింతువ పంచాయతీ పరిధిలో 136 ఎకరాల్లో సుమారు నాలుగు వేల కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించనున్న 'రెన్యూ ఫొటోవోల్టాయిక్స్' ప్లాంట్‌కు (సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ) ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్‌లో సోలార్ విడిభాగాలను ఉత్పత్తి చేస్తారు.

## రాజశేఖర్ మాతృమూర్తికి నివాళులర్పించిన కోట్ల రాఘవేంద్ర రెడ్డి



**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండలం నల్లమేకలపల్లె గ్రామానికి చెందిన రాజశేఖర్ మాతృమూర్తి సుబ్బమ్మ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తనయుడు, యువనేత కోట్ల రాఘవేంద్ర రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. నల్లమేకలపల్లెకు చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుబ్బమ్మ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి,ఖాజా పీర్, కొంగనపల్లె మధు, సత్యం, నాగేశ్వరరావు, రాంపురం నాగేశ్వరరావు,ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవికి ముందస్తు చర్యలుడ నిరుపయోగ బోరును పునరుద్ధీకరణ



**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 16**

వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ కార్యదర్శి నాగరాజు ముందస్తు చర్యలు చేపట్టారు. చాలా కాలంగా నిరుపయోగంగా ఉన్న బోరును మరమ్మతు చేయించి మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు. బోరు పునరుద్ధరణతో గ్రామ ప్రజలు వాడుకోవడానికి తాగునీరు అందుబాటులోకి వచ్చింది. దీంతో రాబోయే ఎండకాలంలో నీటి కొరత కొంతవరకు తగ్గే అవకాశముందని గ్రామస్థులు తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఇలాంటి చర్యలు తీసుకోవడం అభినందనీయమని, ఇంకా చెడిపోయిన నీటి వనరులను కూడా త్వరితగతిన బాగు చేయాలని అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ డైరెక్టర్ ముల్లా నబీ రసూల్ , కూటమి నాయకులు హుస్సేన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొగిల తోటలో అగ్నికీలలు గడ్డి వాములు బూడిద, రైతుల ఆవేదన





**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 16**




మండల పరిధిలోని కొగిలతోట గ్రామంలో గడ్డివాములకు అగ్నిప్రమాదం సంభవించి భారీ నష్టం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెద్ద తాయన్న, చిన్న తాయన్న , రామంజిని కుమారుడు సిద్ధప్ప గడ్డివామును ఇటీవల కొనుగోలు చేసి నిల్వ ఉంచారు.అయితే గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పు పెట్టినట్లు సమాచారం. దీంతో కొద్ది సేపట్లోనే మంటలు వ్యాపించి మొత్తం గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఈ సంఘటన గ్రామంలో ఆందోళనకు దారి తీసింది. బాధిత రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తొలితరం సంఘ సంస్కర్త -కందుకూరి

**పల్లె వెలుగు:**

ఈ దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను మహారాష్ట్రలో 1848లో స్థాపించాడు మహాత్మా జ్యోతిరావు పూలే .సరిగ్గా అదే సంవత్సరం తెలుగునాట రాజమండ్రి లో జన్మించాడు కందుకూరి వీరేశలింగం పంతులు. పూలే మహారాష్ట్ర లో నడిపిన గొప్ప సాంఘిక ఉద్యమంలోని అనేక అంశాలు కందుకూరి ఇక్కడ నడిపిన ఉద్యమంలో కనిపిస్తాయి. విగ్రహారాధనను నిరసించటం దగ్గరనుంచి బ్రిటీషు వారి సంస్కరణ భావాలను ఆహ్వానించటం దాకా ఈ ఇద్దరిలోనూ అనేక పోలికలు కనిపిస్తాయి.పూలే తపించిన విధంగానే స్త్రీల విద్య కోసం ఉద్యమించాడు కందుకూరి. పూలే వలెనే తన భార్య రాజ్యలక్ష్మికి స్వయంగా చదువు చెప్పాడు.ఆయనలాగే బాలికల కోసం తెలుగునాట మొట్టమొదటి పాఠశాలను తెరిచాడు.కుల వివక్షకు తావీయక అందరికీ చదువు చెప్పాడు.మహిళలకు విద్యను నిషేధించినంత కాలం అభివృద్ధి గురించి మాట్లాడటం అర్థరహితమన్నాడు.కందుకూరి.సనాతన బ్రాహ్మణ కులంలో పుట్టిన కందుకూరి ఆధునికతను మనసారా ఆహ్వానించాడు.ఆధునిక భావాల వ్యాప్తి కోసం అటు సాహిత్య రంగంలోనూ,ఇటు సామాజిక రంగంలోనూ చాందసులతో పెద్ద పోరాటమే చేశాడు.ఈ రెండు రంగాలలో సనాతనంగా అల్లుకుపోయిన అగ్రవర్ణ బ్రాహ్మణీయ భావజాలాన్ని, దాని ఆధిపత్యాన్ని బద్దలు కొట్టడానికి,దాని స్థానంలో నూతన విలువల స్థాపన చేయటానికి ఆయన తన జీవిత పర్యంతం కృషి చేశాడు.కందుకూరి నివసించిన కాలంనాటి సాంఘిక పరిస్థితులేమిటో తెలుసుకుంటే గానీ ఆయన చేపట్టిన సంస్కరణ కార్యక్రమాల విలువేమిటో అర్థం కాదు. మహిళలపట్ల భరింపరాని నిర్బంధం, వారి విద్య పట్ల తీవ్ర వ్యతిరేకత,బాల్యవివాహాలు,వితంతువుల యెడ అమానుషం,భయంకరమైన అస్పృశ్యత లాంటి వాటికి తోడుగా విపరీతమైన మూఢనమ్మకాలు సమాజాన్ని పట్టిపీడిస్తున్న రోజులవి.ఈ అన్నిరకాల సమస్యలకు పరిష్కారమార్గాన్ని చూపే ఏకైక దిక్సూచిలా తెలుగునాట నిలబడిన వాడు వీరేశలింగం.అందుకే ఆయనను నార్ల వేంకటేశ్వర రావు“ఆదర్శ దృక్పథం గల కార్యవాది“అన్నాడు. ఆయన కేవలం ఆదర్శాలు వల్లించి ఊరుకునేవాడుకాదు.చెప్పేదానికంటే ఎక్కువగా కార్యక్షేత్రంలో పనిచేసినవాడు.తన డైరీ లో “కేవలం పుస్తకాలు వ్రాసి ప్రచురించడంలో ప్రయోజనం లేదు. మనం నమ్మిన సత్యాన్ని లోకానికి చాటి కార్యరూపంలో చూపగల ధైర్యసాహసాలను ప్రదర్శించడం చాలా అవసరం“ అని రాసుకున్న ఆయన మాటలు ఆయన వ్యక్తిత్వానికి అద్దం



పడుతాయి.ఆయన ప్రజలకు ఏం చెప్పాడో దానిని నిజజీవితంలో ఆచరించి చూపాడు. ముఖ్యంగా మూఢనమ్మకాల విషయంలో ఆయన ప్రజలను చైతన్యం చేయటానికి తన జీవితంలో అనేక సంఘటనలను ఆసరాగా తీసుకుని,ఆ విశ్వాసాలకు వ్యతిరేక పద్ధతిలో ప్రవర్తించి వారిలో పరివర్తన తీసుకురావటానికి ప్రయత్నించాడు.తనతల్లి గగ్గోలు పెట్టినా వినకుండా అమావాస్య రోజే ప్రధానోపాధ్యాయులుగా వృత్తి బాధ్యతను స్వీకరించాడు.ఇంటి ఆవరణంలో తేనెటీగలు తుట్టె కట్టడం అశుభమని ఊళ్ళో వాళ్ళు ఎంత చెప్పినా వినకుండా దానిని అలాగే ఉంచి తేనె సేవించాడు. అందరూ సుడులున్న గుర్రం కొనవద్దని చెప్పినా కావాలని దానినే కొన్నాడు. దయ్యాలు, భూతాలు లేవని నిరూపించటం కోసం అర్ధరాత్రి స్మశానవాటికకు వెళ్ళేవాడు. ఇలా ప్రజల్లో పాతుకుపోయిన మూఢనమ్మకాలను తొలగించటం కోసం ఎన్ని రకాల ప్రయత్నాలు చేయాలో అన్నీ చేసి విజయం సాధించాడు.సెప్టెంబర్08,1878 నాడు“సంఘ సంస్కరణ సమాజం“ స్థాపించాడు పంతులు. అప్పటివరకు ఉత్తరభారతంలో మాత్రమే ఇలాంటి సంస్థలు, సాంఘిక సంస్కరణా కార్యక్రమాలు నడుస్తుండేవి.వీరేశలింగం మీద ఉత్తరం వైపు ఆనాడు సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సంస్కర్తల ప్రభావం ఉన్నది.మహిళల విద్య కోసం వీరేశలింగం నడుంకట్టిన సందర్భం వెనుక ఈశ్వర చంద్ర విద్యాసాగర్ స్ఫూర్తి పనిచేసింది.నిజానికి ఆయన ఈ రంగంలోకి వచ్చిందే ప్రసిద్ధ సంస్కర్త కేశవ చంద్రసేన్ ఉపన్యాసాల సంకలనం చదివి.బహుశా పంతులు స్థాపించిన సంస్థ దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటిది కావొచ్చు.అయితే తాను చేస్తున్న సంఘ సంస్కరణ కార్యక్రమాలకు మద్దతు కూడగట్టడం కోసం, సంస్కరణ ఆవశ్యకతను తెలియజెప్పటం కోసం కొన్ని పత్రికలు కూడా నడిపించేవాడు. అవి‘సతీహిత బోధిని‘,‘వివేక వర్ధిని‘,‘హాస్య సంజీవని‘.ఈ పత్రికల ద్వారా సంస్కరణ భావాలు వ్యతికరేకించే పండితులతో సుదీర్ఘ వాదోపవాదాలు చేసేవాడు.తన భావాల ప్రచారం కోసం పత్రికలు నడుపుతూనే వందకు పైగా రచనలు చేశాడు.వీరేశలింగం సంస్కరణ ప్రధానంగా మహిళా లోకాన్ని దృష్టిలో పెట్టుకొని నడిపించిందే. ఆ కాలంలో బాల్యవివాహాల మూలంగా భర్త చనిపోయిన స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉండేది.వాళ్లకు పునర్వివాహం చేసుకునే హక్కు ఉండేది కాదు. వాళ్ళ మీద తీవ్రమైన ఆంక్షలుండేవి. ఈ నేపథ్యంలో వారి జీవితాల్లో వెలుగులు నింపాలని వారికి పునర్వివాహాలు జరిపించాడు కందుకూరి. ఇది ఆ కాలంలో పెద్ద విప్లవం.ఇలా వివాహాలు జరిపించినందుకు ఆయన మీద సనాతనులు దాడులు చేయించారు. ఆ వివాహ వేడుకలకు హాజరైన వారిని సాంఘిక బహిష్కరణకు గురిచేశారు.అయినా పతులు గానీ ఆయన అనుచరులు గానీ వెనుకంజ వేయలేదు. పంతులు దాదాపు 29 వితంతు వివాహాలను జరిపించాడు. వారికోసం రాజమండ్రిలో,మద్రాసులో వితంతు శరణాలయాలు నెలకొల్పాడు. ఈ సంస్కరణలను వ్యతిరేకించిన బ్రాహ్మణ పండితులు కొక్కొండ వెంకట రత్నం పంతులు, వేదం వేంకట రాయశాస్త్రి మొదలైన వారితో యుద్ధమే చేశాడు.1906లో తన కులాన్ని త్యజించాడు. అందుకు గుర్తుగా యజ్ఞోపవీతాన్ని తీసిపారేశాడు.దాదాపు నూటయేభై ఏళ్ల కిందట వీరేశలింగం చేసిన ఇలాంటి సాహసోపేత కార్యక్రమాలు నేటికీ మనకళ్లకు మిరుమిట్లు గొల్పుతాయి. ఆయన చివరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతాలను ప్రజలలో చర్చకు పెడుతూనే బతికాడు.ప్రజలను చైతన్యం చేస్తూనే బ్రతికాడు. చనిపోయే ముందు తన మిత్రునికి వినిపించిన ఆఖరి సందేశంలో“మన ప్రజల్లో అధిక భాగం అజ్ఞానం,మూఢనమ్మకాల భారంతో కృంగిపోయి జీవితంలోని మంచివాటిని అనుభవించలేకపోతున్నారు. వారికి విద్యను, వికాసాన్ని, సంస్కృతిని,స్వాతంత్ర్యాన్ని, సమతను,న్యాయాన్ని సమకూర్చడం మీ విద్యుక్త ధర్మం. నోరూ,వాయీ లేని ప్రజా సమూహానికి మీ శక్తి కొద్దీ తోడ్పడమని మిమ్ము ఆర్థిస్తున్నాను“అని వేడుకున్నడు. ఆయన కృషి ఫలితంగానే తెలుగునాట మహిళా హక్కుల పట్ల,వారి చదువుపట్ల సుముఖత ఏర్పడింది. అనేక మూఢనమ్మకాలు రంగం నుంచి తప్పుకున్నాయి.సాహిత్య రంగంలోనూ ఆధునిక పోకడలు ఒక అవసరంగా చొచ్చుకువచ్చాయి.దీనికి కారణం సమాజం కోసం వీరేశలింగం తన జీవితాన్నిధారపోయటమే.చిలకమర్తి లక్ష్మీనరసింహం కందుకూరి వారికి నివాళిగా రాసిన పద్యం అక్షరసత్యం.తన దేహము తన గేహము తన కాలము తనధనమ్ము తన విద్య జగజ్జనులకు వినియోగించిన ఘనుడీ వీరేశలింగ కవి జనులారా!కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి) -తోకల రాజేశం

# నడిగడ్డలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎన్ఎండి ఫయాజ్ చొరవ

**విద్యుత్ అధికారులతో కలిసి ట్రాన్స్‌ఫార్మర్ల పరిశీలన. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరిన ఎన్ఎండి ఫయాజ్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని నడిగడ్డ ఏరియాలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చూడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అధికారులను కోరారు. గురువారం ఆయన విద్యుత్ శాఖ అధికారులతో కలిసి నడిగడ్డ ప్రాంతంలోని పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరుగుతుందని, లోడ్ పెరిగి



ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం లేదా సాంకేతిక సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా నడిగడ్డ వంటి జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లో లో-వోల్టేజీ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే



స్పందించి సమస్యలను పరిష్కరించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడటమే లక్ష్యంగా పనిచేయాలని ఫయాజ్ అధికారులకు కోరారు. కార్యక్రమంలో 6 వార్డు టిడిపి ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య , 38వ వార్డు టిడిపి ఇంచార్జ్ బుగ్గ రాముడు, వాకా వరప్రసాద్ యాదవ్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫాతిమా హైస్కూల్ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక సంజీవనగర్ గేటు నుంచి బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని గురువారం టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఫాతిమా హైస్కూల్ 1990-91 ఎస్.ఎస్.సి బ్యాచ్ మిత్రుల ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న ఈ సమయంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు . చదువుకున్న పాఠశాల మిత్రులందరూ ఒకటై ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని ఆయన తెలిపారు . స్వచ్ఛమైన చల్లని మజ్జిగ, తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా హైస్కూల్ 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొమ్ము శ్రీహరి, జిల్లెల్ల శ్రీరాములు, బాలు మరియు స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో మందు బిళ్ళలు లేవు







పేరుకే జిల్లా ఆసుపత్రి.

రోగులకు మందు బిళ్ళలు లేక నరకం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు మందులు లేక నానాక అవస్థలు పడుతున్నారని రోగులు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈరోజు 16/04/2026 వి తేదీ ఒక మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి తీసుకని ఓపి నంబర్ 20260068648 ఈ నెంబర్ పై ఓపి తీసుకుని డాక్టర్ రమ్మను కలవడం జరిగింది. డాక్టర్ అమ్మ రోగిని పరిశీలించి మందులు రాసి ఇవ్వడం జరిగింది. రోగి ఫార్మసిస్టు వద్దకు వెళ్లి మందులు అడగగా దవాఖానాలో మందు బిళ్ళలు లేవని ఫార్మసిస్టు తెలపడంతో డాక్టర్ అమ్మ రాసి ఇచ్చిన మందులు బయట మెడికల్ షాపులలో తీసుకోవాలని తెలవడం జరిగింది. నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని పదుల సంఖ్యలో రోగులు ఓపి తీసుకుని డాక్టర్ వద్ద రకరకాల రోగులతో చూపించుకుంటూ ఉంటున్నారు. ప్రభుత్వం మరియు అధికారులు నంద్యాల జిల్లా ఆస్పత్రిలో రోగులకు ఎటువంటి మందుల కొరత లేదని చెప్పే మాటలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని ఆచరణలో ఏమాత్రం కనిపించడం లేదని రోగులు వారి బంధువులు తెలిపారు. ఏదేమైనా జిల్లా అధికారులు జిల్లా ఆసుపత్రిలో నెలకొన్న మందు బిల్లల సమస్యను పరిష్కరించి రోగులకు అన్ని మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని రోగులు కోరుతున్నారు.

# పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

పట్టణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధి, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డోన్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న క్లబ్ హౌస్‌లో మెప్మా ఆర్‌పీలు, సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశం నంద్యాల జిల్లా పీడీ వెంకట దాస్ డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రగతి నివేదికలు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి ప్రభుత్వ పథకం దాని లక్ష్యానికి అనుగుణంగా అమలు కావాలని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. పట్టణ పేదల జీవనోపాధి మెరుగుపరచడంలో మెప్మా సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో వారు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రశంసించారు.అర్హులైన సంఘాలకు సకాలంలో బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు అందజేయాలని, అలాగే యువతకు, మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇచ్చి ఉపాధి మార్గాలు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్,ఫణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు 'సంక్షేమ' భరోసా: నాలుగు పథకాల ద్వారా ఆర్థిక సాయం

- మార్చి 1 నుండి అమలు; కార్డులను రెన్యువల్ చేసుకోవాలి

డోన్ సహాయ కార్మిక శాఖ అధికారి బి శోభారాణి వెల్లడి

పల్లె వెలుగు -డోన్



కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా నిలిచిపోయిన పథకాలను పునరుద్ధరిస్తూ, మార్చి 1వ తేదీ నుండి లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు డోన్ సహాయ కార్మిక శాఖ అధికారి బి. శోభారాణి తెలిపారు. గురువారం పాతపేటలోని కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొనే వివిధ సందర్భాల్లో భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రధానంగా నాలుగు రకాల పథకాలను అమలు చేస్తోందని ఆమె వివరించారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో 20వేల రూపాయలు,కార్మికుల కుటుంబంలో జరిగే వివాహాలకు 20వేలు కార్మికుడు సహజంగా మరణిస్తే వారి కుటుంబానికి 60వేలు ఆర్థిక భరోసా, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం 20వేలు అందజేస్తుంది. ఈ పథకాలు వర్తించాలంటే కార్మికులు తప్పనిసరిగా భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నందు తమ పేర్లను నమోదు చేసుకోవాలని శోభారాణి సూచించారు. ఇదివరకే గుర్తింపు కార్డులు (లేబర్ కార్డులు) ఉండి, గడువు ముగిసిన వారు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని కోరారు. కార్డు ఉన్న వారికి మాత్రమే ఈ ఆర్థిక సాయం అందుతుందని స్పష్టం చేశారు.అర్హులైన కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తులు ఇతర వివరాల కోసం డోన్ పాతపేటలోని సహాయ కార్మిక శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె కోరారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ రంగా నాయుడు

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



రైతాంగ పోరాటానికి స్పందించి, నీటిని విడుదల చేసిన జిల్లా కలెక్టర్. సిపిఐ, రైతు సంఘం తరపున కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కేసీ కెనాల్ ఈఈకి ధన్యవాదములు. ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగం జరిపిన రాజీలేని పోరాటం చివరకు విజయం సాధించింది. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వద్ద పది గ్రామాల రైతులు కదం తొక్కడంతో జిల్లా యంత్రాంగం దిగివచ్చింది. గత కొద్ది రోజులుగా సాగునీరు అందక చేతికొచ్చిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే, కన్నీరుమున్నీరవుతున్న రైతులకు అండగా సిపిఐ శ్రేణులు అండగా నిలిచాయి. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ రైతులకు ఇవ్వకుండా, పరిశ్రమల ప్రయోజనాల కోసం అధికారులు మొండి వైఖరి ప్రదర్శించడాన్ని ఎండగడుతూ చేపట్టిన ధర్నా చివరకు అధికార యంత్రాంగంలో చలనం తెచ్చింది. ముచ్చుమర్రి వద్ద ఈ నెల 14వ తేదీ మంగళవారం నిరసన తెలుపుతున్న రైతులు, పంప్ హౌస్ పరిశీలనకు వచ్చిన జాయింట్ కలెక్టర్ వాహనాన్ని అడ్డుకుని, రోడ్డుపై బైఠాయించి తమ ఆవేదనను వినిపించడంతో ప్రభుత్వం స్పందించక తప్పలేదు. సుమారు 3300 ఎకరాల్లో వరి, మినుము, నువ్వుల పంటలు తేమ లేక వాడిపోతున్నాయని, అధికారులు స్పందించకుంటే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు తెగేసి చెప్పారు. ఈ ఆందోళన తీవ్రతను గమనించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కేసీ కెనాల్ ఈఈ తక్షణమే సానుకూలంగా స్పందించారు. పంటలను కాపాడేందుకు యుద్ధప్రాతిపదికన కాల్వలకు నీటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారుల స్పందనతో పంట పొలాలకు సాగునీరు చేరడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఈ విజయంపై నంద్యాల సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, రైతు సంఘం నేతలు ఎ. సుబ్బారెడ్డి, జి. సోమన్నలు హర్షం వ్యక్తం చేశారు. "రైతాంగ పోరాటానికి స్పందించి నీటిని విడుదల చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కేసీ కెనాల్ ఈఈకి ధన్యవాదాలు" అని ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఎర్రజెండా నీడన రైతులు కదిలితే ఏ శక్తినైనా ఎదిరించి హక్కులను సాధించుకోవచ్చని ఈ పోరాటం మరోసారి నిరూపించిందని వారన్నారు. తమ పిలుపును అందుకుని ముచ్చుమర్రి, పగిడ్యాల, సంకిరేనిపల్లి, నెహ్రూ నగర్, బీరవోలు తదితర గ్రామాల నుండి వందలాదిగా తరలివచ్చి, పోరాటాన్ని విజయపథంలో నడిపిన రైతు సోదరులకు సిపిఐ పార్టీ, రైతు సంఘం తరపున నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా రైతాంగ సమస్యలపై ఇదే తరహాలో రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హరినాథ్, లక్ష్మీదేవి, గోకారి తదితరులు పాల్గొన్నారు.

## గడివేములవాసికి తమిళనాడులో వైద్యరత్న అవార్డు



**గడివేముల న్యూస్**

గడివేముల గ్రామానికి చెందిన కైరో ప్రాక్టీస్(ఆల్టర్నేటివ్ మెడిసిన్ )ఎండి డాక్టర్ చిత్తగొండ సాయి శంకర్ కు తమిళనాడు రాష్ట్రం మదురైలో వైద్య రత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. 2015 లో కొణిదలవాసి చిత్తగొండ సాయి శంకర్ గడివేముల గ్రామానికి వచ్చి అమ్మ హోటల్ నెలకొల్పారు. ఐదు సంవత్సరాల నుంచి కైరో ప్రాక్టీస్ బోన్ సెట్టింగ్ ట్రీట్మెంట్లో చదువుకుంటూ డాక్టర్ గా ప్రాక్టీస్ మొదలుపెట్టి కోత, కుట్టు ఆపరేషన్ లేకుండా నాన్ సర్జికల్ బోన్ సెట్టింగ్ ట్రీట్మెంట్ ను ప్రజలకు అందించి అమ్మ కైరో ప్రాక్టీస్ నాన్ సర్జికల్ బోన్ సెట్టింగ్ ట్రీట్మెంట్ హాస్పిటల్ ను ప్రారంభించి అనతి కాలంలోనే ప్రజలందరి మనలను పొందాడు. గడివేముల లోనే కాకుండా నాలుగు రాష్ట్రాలలో ఆయన సేవలను విస్తరింప చేశాడు. కర్నూలు జిల్లా, విజయవాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్, జగిత్యాల, కోదాడ కర్ణాటక రాష్ట్రంలో రాయచూర్, మాన్వి ఒరిస్సా రాష్ట్రంలో బరంపూర్ ఇలా నాలుగు రాష్ట్రాల్లో 16 బ్రాంచ్ లను ఏర్పాటు చేసి కుట్టు కోత ఆపరేషన్ లేకుండా నాన్ సర్జికల్ బోన్ సిట్టింగ్ ట్రీట్మెంట్ను ప్రజలకు అందించి సేవలు చేశారు. మెడనొప్పి, భుజం నొప్పి, సయాటిక నొప్పి, నడుము నొప్పి, తుంటి ఎముకల నొప్పికి ఎటువంటి కోత ఆపరేషన్ లేకుండా నాన్ సర్జికల్ బోన్ సెట్టింగ్ ట్రీట్మెంట్ ను అందించి ప్రజల మన్నలను చురగొన్నాడు. ఇతని సేవలను తమిళనాడు రాష్ట్రం గుర్తించి గురువారం మధురైలో వైద్యరత్న అవార్డును బహుకరించి సత్కరించారు.

## దుర్వాసన భరిస్తూ పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు అందని వేతనాలు



**దొర్నిపాడు ఏప్రిల్ 16 పల్లె వెలుగు న్యూస్**

గ్రామాలలోని డ్రైనేజీలు, మురికి కాలువలు శుభ్రం చేస్తూ దుర్వాసన భరిస్తూ ఇంటింటి చెత్తను మూడు చక్రాల బండిలో సేకరించి తొలగిస్తూ పారవేస్తున్న పారిశుద్ధ కార్మికులకు అందని వేతనాలతో ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు,ప్రభుత్వ కొలువులలో పనులు చేస్తున్న వారికి మాత్రము ఒక్కరోజు కూడా ఆలస్యం కాకుండా నెల నెల వేతనాలు పడుతున్నాయి, కానీ అనునిత్యం ఉదయం 5 గంటలకు వీధి వీధి తిరుగుతూ విజిల్ వేసి ప్రజలను నిద్రలేపి వారి ఇళ్లలో ఊడ్చినచెత్తను, చదారాన్ని సేకరిస్తున్న వీరికి జీతాలు మాత్రం నెలల తరబడిరాకపోవడంతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నారు, అనారోగ్యానికి గురి అవుతా మని తెలిసి కూడా ప్రజలకు సేవ చేసే వీరికి ఎందుకు జీతాలు ఆలస్యం అవుతున్నాయో అర్థం కాని ప్రశ్నగా మిగిలింది, వీరిని గురించి అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీఆలోచించిన దాఖలాలు లేవని చెప్పవచ్చు ఇప్పటికైనా అధికారులు స్పందించి వీరికి వేతనాలు నెలనెలా క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలని పారిశుద్ధ కార్మికులుకోరుచున్నారు ఈవోపీఆర్డి శివప్రసాద్ వివరణ దొర్నిపాడుమండలంలోని పారిశుద్ధకార్మికులకు రెండు మూడు నెలల వేతనాలు బకాయిలు ఉన్నాయి, అవి కూడా బిల్లును పెట్టడం జరిగింది మరికొన్ని పెట్టాల్సింది ఉందని వెంటనే పెట్టి వేతనాలు వచ్చేవిధంగా చూస్తామన్నారు,

## తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల గుట్టురట్టు

**తాండూర్ : ఏప్రిల్ 16 పల్లె వెలుగు న్యూస్**

నకిలీ, అనుమతిలేని పత్తి విత్తనాలు నిషేధిత గడ్డి మందు లాంటివి ఎవరు విక్రయించినా, వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడ్డ నకిలీ పత్తి విత్తనాల కేసుకు సంబంధించిన వివరాలను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. బోయపల్లి బోర్డు జాతీయ రహదారి సమీపంలో ఆటోలో బెల్లంపల్లి నుంచి తాండూర్ కు నకిలీ పత్తి విత్తనాలను డంపు చేస్తున్నారనే సమాచారంతో తాండూర్ ఎస్సై కే ప్రసాద్, వ్యవసాయాధికారిణి సుష్మా, సిబ్బందితో కలిసి వెళ్లి తనిఖీ చేయగా ఆటోలో నకిలీ పత్తి విత్తనాలు లభ్యమైనట్లు గుర్తించారని తెలిపారు. రూ. 3లక్షలు విలువగల 150 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

# తాగునీరు కాదు విషం ప్రజల ప్రాణాలకు ముప్పు









**కుళాయిల్లో నుంచి విషజలం గ్రామ వాసుల ఆవేదన**

**నీళ్లు తాగాలా భయపడాలా? కలుషిత నీటి కలకలం**

**ప్రాణాలను తీసే నీరు సరఫరా గజ్జహల్లిలో పరిస్థితి**

**దారుణం కలుషిత నీటితో కష్టాల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం**

**బాక్టీరియా నీరు తాగుతున్న గ్రామం ఆరోగ్య సంక్షోభం**

**వాసన, రంగు మారిన నీరు**

**పనిచేయని ఫిల్టర్ మిషన్...**

**హొళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 16**

హొళగుంద మండలం గజ్జహల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమవుతోంది. గ్రామంలోని కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు కలుషితంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి రంగు మారిపోవడం, దుర్వాసన రావడం, కుళాయిల నుంచి బాక్టీరియా మరియు చిన్న పురుగులు వస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆ నీటిని తాగడం అసాధ్యంగా మారిందని, దీనివల్ల జ్వరం, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. ఇక గ్రామంలో ఉన్న వాటర్ ఫిల్టర్ మిషన్ కూడా చెడిపోయి నిరుపయోగంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. దాన్ని మరమ్మతు చేయడానికి కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిల్టర్ మిషన్ పనిచేస్తే కనీసం శుద్ధమైన నీరు అందుబాటులోకి వస్తుందని వారు చెబుతున్నారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. శుద్ధమైన తాగునీరు అందించడంతో పాటు, ఫిల్టర్ మిషన్‌ను తక్షణమే బాగు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూ ఏఈ రామణిల పల్లె వెలుగు రిపోర్టర్ వివరణ కోరగా, రెండు రోజుల పాటు నీటి సరఫరాను నిలిపివేసి ఫిల్టర్ బెడ్డింగ్‌ను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# నోయిడా కార్మికులకు అండగా ఉంటాం

**నోయిడా తరహా తిరుబాట్లు ఏపీ లో తప్పవ్.**

**నంద్యాల లో సంఘీభావ ర్యాలీ.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**




నోయిడా కార్మికుల ఆగ్రహాన్ని చూసైనా అక్కడి ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏవి నాగేశ్వరావు, సి హెచ్ నర్సింగ రావులు అన్నారు.నోయిడా లో కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను, అరెస్టులు నిరసిస్తూ సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో సీఐటీయూ కార్యాలయం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు కార్మికులకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నర్సింగ రావు మాట్లాడుతూ నోయిడా లో మరో అద్భుతం జరగబోతోందని,జాతీయ రహదారి 24 మీద నోయిడా పారిశ్రామిక కార్మికులు లక్షలాది మంది దిగ్బంధం చేయడం జరిగిందన్నారు.అక్కడి కార్మికులు జనవరి నుంచి యూపీ ప్రభుత్వానికి తమ హక్కులకోసం మోత్తుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.దేశంలో ఎక్కడ లేని విదంగా అతి తక్కువ వేతనాలు ఉత్తర ప్రదేశ్‌లోనే చెల్లిస్తున్నారన్నారు. అత్యంత ఆధునికమైన పారిశ్రామిక ప్రాంతంలో అతి తక్కువ నెలకు 11 వేల రూపాయల జీతాలు చెల్లిస్తు ఎక్కువ శ్రమ చేయించు కుంటున్నారన్నారు. ఆ పక్కనే నేషనల్ హైవేకి రెండో వైపున ఉన్న హర్యానాలో గతంలో నెలకు రూ.14 వేలు ఉన్నదని ఇప్పుడు రూ.19 వేలు చెల్లిస్తున్నారన్నారు. దీని తర్వాత కూడా యూపీ ప్రభుత్వం ఏమాత్రం మారలేదన్నారు. అక్కడ కార్మికులకు ఆదివారం సెలవులు ఉండవని పనిచేస్తే ఓటీ ఉండదని రోజుకు 12 గంటల పని, ఈఎస్ఐ (ఈ ఎస్ ఐ), ప్రావిడెంట్ ఫండ్, బోనస్ ఉండదన్నారు.ఏ హక్కులూ లేకుండా కార్మికులను అణచడానికి లేబర్ కోడ్ల అనేది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దాన్ని నోయిడాలో అమలు చేస్తున్నారన్నారు.నోయిడా, గ్రేటర్ నోయిడాతో సహా ఆ ప్రాంతం నేషనల్ కారిడార్ రీజియన్ మొత్తం అంతా కూడా కార్మికులు సమ్మె చేశారన్నారు. ఇదే రకమైనటువంటి పద్ధతి గతంలో కూడా హర్యానాలో చేసిన తర్వాతే జీతాలు పెరిగాయని గుర్తు చేశారు.ఎల్&టి లో 10 వేల మంది కార్మికులు సమ్మె చేశారు, దాని తర్వాతే హర్యానాలో జీతాలు పెరిగాయన్నారు.ఈరోజు బీహార్, అలాగే రాజస్థాన్, ఈ ప్రాంతాలన్నింటిలో కూడా కార్మిక వర్గం, పారిశ్రామిక ప్రాంతాలన్నింటిలో కూడా పెద్ద ఎత్తున తిరుగుబాట్లు జరుగుతున్నాయన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా రాబోయే కాలంలో నోయిడా తరహా పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని అయన హెచ్చరించారు.మేము జీతాలు పెంచం, 10 గంటల నుంచి 12 గంటల పని కాలం పెంచుతాం, అట్లాగే ఆదివారాలు సెలవు లేకుండా పని చేస్తాం, పర్మనెంట్ చేయం అని రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రగల్భాలు పలుకుతోందని మొండిగా వ్యవహరిస్తోందని దానికి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే రకమైన పద్ధతి రాబోయే కాలంలో జరగబోతోందన్నారు. ఈ నెల 17 నుంచి నంద్యాలలో జరగబోయే సీఐటీయూ రాష్ట్ర మహాసభల్లో కూడా పారిశ్రామిక ప్రాంతాలు యావత్ కార్మిక వర్గాన్ని కూడా కదిలించి ఐక్య పోరాటాలు ఎలా ముందుకు తీసుకు వెళ్ళాలో కూడా చర్చించబోతున్నామని రాబోయే కాలం పోరాటాల కాలం. దానికి యావత్ కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మన హక్కులు పోరాడితేనే వస్తాయని పోరాడకుండా ఏ ఒక్క హక్కు గతంలో రాలేదని,ఇప్పుడు కూడా రాదన్నారు.పోరాటాలను అణచి కార్పొరేట్లకు కొమ్ము కాయడానికి మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ బీజేపీ, ఇక్కడ తెలుగుదేశం కూటమి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. అందుకని కార్పొరేట్లకు లాభాలు గడిస్తు కార్మికులను అణచి వేస్తున్నారన్నారు.కార్మికుల జీతాలు పాతాళానికి అధోగతిలో ఉన్నాయని యజమానులు బ్రహ్మాండమైన లాభాలు గడిస్తున్నారన్నారు.. అందుకే కార్మిక వర్గం యావత్తూ పోరాటాల్లోకి రావాలని, నోయిడా కార్మికులకు సంఘీభావం తెలియజేస్తూ ఇక్కడి కార్మిక వర్గాన్ని కూడా కదిలించడానికి ఈ సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు.ఇప్పటికీ నోయిడా లో 400 మందిని అరెస్ట్ చేశారని సమ్మె చేస్తున్న గ్రామాల మీద పడి అరెస్ట్ చేస్తున్నారన్నారు.కేంద్రం మంత్రులు కార్మికులను వాళ్ళను దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారన్నారు.పాకిస్తాన్ ఏజెంట్లు అంటున్నారు. ఇక్కడ జీతాలు పెంచమంటే పాకిస్తాన్ ఏజెంట్లు అనడం దారుణమన్నారు.అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు మాట్లాడుతూ ఢిల్లీ చుట్టుప్రక్కల ప్రాంతాల నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంతాల కార్మికులు చేస్తున్న పోరాటాలకు సీఐటీయూ మద్దతూ ఇస్తుందన్నారు. కార్మికులు తమ హక్కులకోసం పోరాటాలు చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం కార్మికులపై కేసులు బాణయించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా యూపీ లోని బీజేపీ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని కార్మిక వ్యతిరేక విధానాలను విధానాడాలన్నారు. సీఐటీయూ రాష్ట్ర మహాసభల్లో పారిశ్రామిక వాడల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై చర్చించి వారిని పోరాటాలకు సన్నద్ధం చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రాష్ట్ర కార్యదర్శులు కే. ధనలక్ష్మి, ఉమామహేశ్వరావు, ఆర్ వి. నరసింహ్మా రావు,సీఐటీయూ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వి. ఎస్ రత్నం,ఏ నాగరాజు,అధ్యక్ష కార్యదర్శులు కే. ఎం డి గౌస్, వెంకట లింగం, సీనియర్ నాయకులు తోట మద్దులు తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి స్వరం దేవుడిచ్చిన వరం

**పల్లె వెలుగు :**

మానవ స్వరం ఆత్మయొక్క అవయవం“ బి లిహెన్రీ వార్డ్స్ వర్త్ లాంగ్ ఫెలోలిమాట్లాడటం మనిషికి దేవుడిచ్చిన వరం గొప్ప వరం .విభిన్న రీతుల్లో స్వరాలు పలికించే శక్తి సమస్త జీవరాశుల్లో ఒక్క మానవునికే వుంది.మన స్వర పేటిక కేవలం మాటలకే పరిమితశీ కాధు. విచారం‘ సంతోషం ‘ సంతాపం‘ కోపం ‘శాంతం ‘అసహనం ‘ఆవేశం ఆక్రందన ‘మొన్నగు భావోద్వేగాలను వ్యక్తం చేయటంలో స్వరమే దిట్ట. స్వరం వరం గాయకులు‘రాజకీయనాయకులు‘ వ్యక్తిత్వ వికాసనిపుణులు‘ ఎన్నికల్లో స్టార్ కంపెనర్స్ ‘ మత ధార్మిక ప్రచారకులు ‘వ్యాపారవేత్తలు‘ అధ్యాపకులు ‘టివి ‘ఆర్టిస్టులు ‘డబ్బింగ్ ఆర్టిస్టులు‘ నటి నటులుస్వరంపైననేఆధారపడి జీవిస్తుంటారు.స్వరం వారికి వరం. స్వరం ఆదాయ సృష్టి స్వరం మంచిగా వుంటే అట్లాంటి వారికి డిమాండ్ ఎక్కువగా వుంటుంది. మనిషి స్వరం బాగుంటే తన స్వరం పెట్టుబడిగా పెడుతాడు.స్వరం ఉత్పాదక వనరుగా ఉపయోగపడి అదాయ సృష్టికిఉపకరిస్తుంది .సుస్వరమున్న గాయకులు సంగీత ప్రపంచంలో రాణించిన సంఘటనలు కోకొల్లలు వున్నాయి. ముఖ్యంగా గాయకులు‘ ఆంకర్లు ‘డబ్బింగ్ ‘ఆర్టిస్టులు ఈకోవలోకి వస్తారు. వీరి స్వరమే వీరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. మనుషుల స్వరం అన్నింటికంటే పరిపూర్ణమైన వాయిద్యంలిఆర్వో పార్ట్లి అన్న వాక్య స్వరం ప్రాముఖ్యతను చాటుతుంది.మనిషి తన గొంతుతో మాటలు పలికిస్తూ తన భావాలు ఆలోచనలు ఇతరులకు కమ్యూనికేట్ చేస్తాడు. స్వరం సమాజంపై ప్రభావం స్వరం ప్రతి వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. తన స్వరంతో సమాజంలో గుర్తింపు పొందుతాడు. లిస్వరం నాడు నేడులినాటి స్వాతంత్ర్య పోరాటం నుండి నేటి తెలంగాణ ఉద్యమంలో‘ దేశంలో జరిగిన పలు సాంఘిక సంస్కరణోద్యమాలలో గాయకులు “ధుంధాం“ ద్వారా తమ స్వరంతో పాటలు పాడి ఉద్యమాలను ఉవ్వెత్తున నిర్వహించి జాతి విముక్తి ఉద్యమాల లో గురుతర బాధ్యత నిర్వహించడం గమనార్హం స్వరం బిచరిత్ర సృష్టి .ప్రజల స్వరం ప్రజల గొంతుకై చరిత్రను సృష్టించింది. కళాకారులు గాయకులు తన సుస్వరంతో పాటలు పాడుతూ తోటి వాళ్ళను మైమరిపిస్తుంటారు. మనిషి గుర్తింపు లో కీలక పాత్ర పోషించే స్వరానికి వున్న ప్రాముఖ్యాన్ని బట్టి ప్రతి యేడాది ఏప్రిల్ 16 ప్రపంచ “స్వర దినోత్సవం “ ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు.స్వర దినోత్సవం చరిత్ర స్వర దినోత్సవం జరుపాలనే ఆలోచనను బ్రెజిలియన్ వాయిస్ కేర్ నిపుణులు చేశారు. మొదటి సారి బ్రెజిలియన్ వాయిస్ డే జరిపి తర్వాత యూరప్ లోని మిగతావారిని సంప్రదించి1999 నుండి ప్రపంచ స్వర దినోత్సవం జరుపుతున్నారు. 2002 నుండి అమెరికా ప్రపంచ స్వర దినోత్సవం నిర్వహణలో బాగస్వామైంది . 2026 స్వర దినోత్సవం థీమ్ వాయిస్ ప్రచారానికి సంబంధించిన నినాదం లిమీ స్వరాన్ని ప్రేమించండిలివృత్తి జీవితంలో స్వర ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యతే లక్ష్యంగ నిర్ణయించనైనది.యువర్ వాయిస్ మ్యాటర్స్ అనేది ఎంపిక చేశారు. 1999 నుండి ప్రత్యేక థీమ్ తోఈ దినోత్సవం జరుపు తున్నారు.అమెరికాకు చెందిన అకాడమీ ఆఫ్ వోటరాంగోలాజికి చెందిన వాయిస్ కమిటీ ఎంపిక చేస్తుంది.దైనందిన జీవితం స్వరం ముఖ్య సాధనం దైనందిన జీవితంలో తోటి మనుషులతో భావాలు పంచుకోవడానికి కమ్యూనికేట్ చేయడానికి స్వరం ముఖ్య సాధనం .లిదూరలవాట్లుబి స్వరం పై ప్రభావంలిధూమపానం ‘మద్యపానం ‘శీతల పానీయాలు సేవించి దురలవాట్లతో తమ స్వరాన్ని పోగొట్టు కుంటున్నాను. గట్టిగా అరవడం వల్ల స్వర పేటిక దెబ్బతింటుంది. మానవ స్వరం ప్రాముఖ్యత స్వర ఆరోగ్య రక్షణ ఈ రోజు స్వరం(వాయిస్ )యొక్క గొప్ప తనం ప్రపంచ వ్యాప్తంగా మానవ స్వరం ప్రాముఖ్యతను గుర్తించడం స్వర సంబంధిత సమస్యలపై అవగాహన స్వర ఆరోగ్యాన్ని కాపాడుకోవడం వాయిస్ పరిరక్షణకు పాటించాల్సిన జాగ్రత్తలు ఆహార అలవాట్లు మొన్నగు అంశాల మీద వాయిస్ నిపుణులు వైద్యులు పరిశోధకులు వాయిస్ ఇంప్రూవ్మెంట్ గురించి ప్రచారం అవగాహన కలిగిస్తారు.లిస్వర (వాయిస్)సమస్యలు పరిష్కారాలులిస్వర (వాయిస్)సమస్యల్లో ఎక్కువగా వచ్చేది బొంగురు గొంతు సరిగా కమ్యూనికేట్ చేయక పోవడం .మాటలు మధ్యలో ఆగిపోవడం తత్తర పడటం కీచు గొంతు రావడం గాయకుల్లో పాడేటపుడు గొంతు జీరపోవడం ఉచ్చ స్థాయిలో పాడక పోవడం ఎక్కువ టైం స్వరాన్ని స్థిరంగా నిలపక పోవడం. స్వర మార్గం సన్నబడడం .స్వర నాడుల మధ్య పొరలు ఏర్పడడం. మొదలగు సమస్యలు వస్తాయి. 6 యేళ్ల నుండి 14 ఏళ్ల.మధ్య వయసు వున్న పిల్లల్లో గొంతు బొంగురు పోవడం యుక్త వయసు వారిలో మగ.వారిలో ఆడ గొంతు ఆడవారిలో మగ గొంతు ఏర్పడుతుంది కొన్ని హార్మోన్స్ ప్రభావం.వల్ల వస్తె మరికొన్ని ఇన్ఫెక్షన్స్ వల్ల. స్వరంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని వైధ్య ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం మూడు వారాల కంటే ఎక్కువ బొంగురు గొంతు వుంటే క్యాన్సర్ గా అనుమానించాలి అని వైధ్య సర్వేలు చెబుతున్నాయి. స్వర సంరక్షణ జీవన శైలి కావాలి 50 నుండి 65 శాతం స్వర సమస్యలను వాయిస్ తెరఫీద్వారా నయం చేసే వీలు ఉంటుంది. స్వర సమస్యలు రాకుండా వుండాలంటే గట్టిగా కేకలు వేయడం మానాలి.గుట్కా ‘ఖైనీ ‘తంభాకు‘పొగాకు నమలడం మద్యపానం “ ధూమపానం గొంతును ప్రభావితం చేసే శీతల పానీయాల లాంటివి సేవించరాదు . కాఫీలకు మొదలగువాటికి దూరంగా వుండాలి .నీరు ఎక్కువ మోతాదులో తీసుకోవాలి. అతిశీతల ఉష్ణోగ్రతలకు దూరంగా వుండాలి. స్వర సంరక్షణ జీవన శైలి లో అంతర్భాగం కావాలి. ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ పౌష్ఠికాహారంతో సంపూర్ణ ఆరోగ్యవిధానాల పట్ల ప్రభుత్వం‘ పౌరసమాజం‘ స్వచ్ఛంద ‘సాంస్కృతిక సంస్థలు ప్రజల్లో నిత్య యోగ ధ్యానం నడక క్రమశిక్షణ గల ఉత్తమ జీవన శైలి పట్ల అవగాహన కలిగించాలి. ఆరోగ్య అక్షరాస్యత‘ జాతీయ ప్రత్యామ్నాయ వైద్య విధానాలను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ప్రజల్లోఆరోగ్య సూత్రాల పై అవగాహన కల్పిస్తూ పాజిటివ్ దృక్పథ పరివ్యాప్తిలో సంగీత ‘ సాంస్కృతిక ‘సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి. (ఏప్రిల్ 16 ప్రపంచ స్వర దినోత్సవం సందర్భంగా)నేదునూరి కనకయ్య అధ్యక్షులు,తెలంగాణ వికాస వేదికతెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం.కరీంనగర్.

# 163 ఆదర్శ పాఠశాలలలో స్టేట్ టాపర్ మధు లోహిత








**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 16:**

ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాలకు సంబంధించి ఊహించని రీతిలో విద్యార్థినిలు తమ ప్రతిభను చాటుకున్నారు అంచనాలకు మించి వెలుపడ్డ ఫలితాలను చూసి కళాశాల అధ్యాపక బృందం ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళాశాలలో ఉత్తమ ఫలితాలు రావడం వెనుక ఉపాధ్యాయుల కటోర శ్రమ ఎంతో ఉంది. మూడు నెలల కాలం నుండి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా క్లాసులను నిర్వహించి వారు ఉత్తమ ఫలితాలను సాధించడంలో సఫలీకృతులయ్యారు. బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాలలోను, జూనియర్ కళాశాలలోనూ, విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శ్రమించారు. ప్రత్యేకించి బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో చదువుతున్న మదులోహిత రాష్ట్రంలోని 163 ఆదర్శ పాఠశాలల్లో టాపర్గా నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదుర్ రాఫీ వివరించారు. ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో విద్యార్థులు 8 మంది ఉత్తీర్ణులు అయితే 88.88 శాతం, విద్యార్థినిలు 12 పాస్ అయితే 92.30 శాతం, బైపీసీలో 11 మంది విద్యార్థులు 100 శాతం, విద్యార్థినిలు 22 మంది 81.48 శాతం, సీఈసీలో ఐదు మంది విద్యార్థులు 62.5 శాతం, విద్యార్థినీలు 14 మంది పాసైతే 82. 35 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో ఇద్దరు విద్యార్థులు 66.66 శాతం, బాలికలు 11 మంది 100 శాతం ఫలితాలు సాధించారు. వీరిలో వడ్ల సౌజన్య 969 మార్కులు హరిప్రియ 967 మార్కులు హాజర 915 మార్కులు సాధించారు. బైపీసీలో ముగ్గురు విద్యార్థులు 100 శాతం, 22 మంది విద్యార్థినీలు 100 శాతం ఫలితాలు సాధించారు. వీరిలో మధులోహిత రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల అన్నింటిలోనూ టాపర్గా 988 మార్కులు సాధించి ఆదర్శ పాఠశాల ప్రతిష్టను శిఖరాగ్రం లో నిలిపింది. తిరుమలేష్ 979 మార్కులు సౌజన్య 965 మార్కులు సాధించింది. సీసీలో విద్యార్థులు 10 మంది పాసైతే 90 శాతం, విద్యార్థినిలు 21 మంది పాస్ అయితే 87.5 శాతం పాస్ అవ్వగా, వీరిలో విద్యార్థినులే అత్యధిక మార్కులు సాధించారు. సాయి ప్రియ 932 మార్పులు, 849 మార్కులు హుస్సేనమ్మ 848 మార్కులను సాధించారు. కళాశాలలో స్టేట్ టాపర్గా నిలిచిన మదులోహితను ప్రిన్సిపాల్ ఆబు దురు రాఫీ తో పాటు కళాశాల బృందం ప్రశంసించడంతోపాటు అభినందనలతో ముంచెత్తారు. మదులోహిత సాధించిన విజయం పట్ల కళాశాల బృందం ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇదే కళాశాలలో రెండు సంవత్సరాల క్రితం సుమలత అనే విద్యార్థిని ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో 972 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలిచింది అప్పటి నంద్యాల జిల్లా కలెక్టర్ మంజీర్ జిలాని సుమలతకు ప్రభుత్వం తరఫున 50 వేల రూపాయల నజరానాను ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆబుదూర్ రాఫీ ని కలెక్టర్ మంజీర్ జిలాని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆదర్శ పాఠశాలలు చేరే విద్యార్థులకు ఇలాంటి అడ్మిషన్ ఫీజులు ఉండమని, ఒక ఆన్లైన్ లో మాత్రమే నమోదు చేసుకుంటే సరిపోతుంది అని కళాశాలలో చేరే విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు. బండి ఆత్మకూర్ ప్రభుత్వ కళాశాలలోనూ విద్యార్థినులే అత్యధిక మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సునయన 900 మార్కులు సాధించారు. బైపీసీలో ఎస్ యాస్మిన్ బేగం 93 మార్కులు సీఈసీ లో మాధవి 893 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో భారతీ 394 మార్కులు బైపిసి లో ఏ లక్ష్మీప్రసన్న 397 మార్కులు, సీఈసీలో చంద్రకాంత్ 350 మార్కులు సాధించారు. కస్తూరిబా పాఠశాలలోనూ విద్యార్థినులు పరీక్షా ఫలితాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 94 శాతం, ద్వితీయ సంవత్సరంలో 73% ఉత్తీర్ణతను సాధించారు. ప్రథమ ద్వితీయ ఇంటర్ ఫలితాలు ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల, కస్తూరిబా పాఠశాలల అధ్యాపక బృందాన్ని గట్టెక్కించేలా చేశాయి.

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తోనే సాధ్యం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**







**ఆదోని (పల్లె వెలుగు):**

కర్నూలు జిల్లా ఆదోని మండలంలో పెద్ద హరివాణం గ్రామం నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామసభ నిర్వహించడం జరుగుతుంది కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల 16-04-2026 ఈరోజు పెద్ద హరివాణం గ్రామ సభ జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పాల్గొనడం జరిగింది చైర్మన్ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరించే దిశగా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ప్రజలకు మాట ఇచ్చినారు, అంతేకాదు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ గ్రామానికి దాదాపు 2 కోట్ల పనులు జరిగినాయి, ఇంకా మూడు సంవత్సరంలో ఈ గ్రామంలో మరిన్ని పనులు జరుగుతాయని హామీ ఇచ్చినారు అంతేకాదు మన విజనరీ నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారు ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం కూని

**సీనియర్ జర్నలిస్ట్ ను అక్రమంగా నిర్బంధించడం చట్ట విరుద్ధం**

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**



**ఆదోని (పల్లె వెలుగు):**

సీనియర్ జర్నలిస్ట్ వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరి ని 41 ఏ నోటీసు అధికారికంగా ఇవ్వకుండా అక్రమంగా నిర్బంధించడం మనిషి స్వేచ్ఛను హరించడమేనని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తెలియజేశారు కనీసం ఆయన భార్యాబిడ్డలకు ఏ విషయం తెలియజేయకుండా ఆయనను ఎక్కడికి తీసుకెళుతున్నారో కూడా చెప్పకుండా, దేశద్రోహుల మాదిరి ఒక జర్నలిస్టును పూడి శ్రీహరిని తీసుకెళ్లడం చాలా దారుణమని, అత్యున్నత న్యాయస్థానం ద్వారా ఎన్నిసార్లు అయిన 41 ఏ నోటీసు ఇచ్చి విచారణ చేసుకోవాలని, దానికి సంబంధించిన వ్యక్తి సహకరించాలని సూచనలు చేస్తున్నప్పటికీ మనసులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఈ విధంగా అరెస్టు చేయడం భారత రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని ఆయన తెలియచేశారు.

## ఆంక్షలు లేకుండా ప్రతి గింజను బేషరతుగా కొనుగోలు చేయాలి



**కుభీర్ (పల్లె వెలుగు):**

మొక్కజొన్న కొనుగోళ్ల మాటున ప్రభుత్వం లేనిపోని కొర్రీలను విధిస్తూ రైతులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తుందని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ ఆరోపించారు. కుభీర్ : మొక్కజొన్న కొనుగోళ్ల మాటున ప్రభుత్వం లేనిపోని కొర్రీలను విధిస్తూ రైతులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తుందని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గం సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ ఆరోపించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్ తో కలిసి మాట్లాడారు. గతేడాది కంటే మొక్కజొన్న సాగు రెట్టింపు అయినప్పటికీ తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుభీర్ మండలంలోనే 16 వేల ఎకరాల్లో రైతులు పంట సాగు చేశారని గుర్తు చేశారు.

## మంత్రాలయం మండలం , చిలకలడోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





**పల్లెవెలుగు కర్నూల్ జిల్లా క్రైమ్.**

మంత్రాలయం మండలం చిలకలడోణ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ గురువారం ఉదయం పరిశీలించారు. ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు, పరిస్థితులను కర్నూలు ఎస్పీ తెలుసుకున్నారు. మంత్రాలయం దర్శనానికి వస్తూ కర్ణాటకకు చెందిన 8 మంది ప్రాణాలు కోల్పోవడం భాధకరం అన్నారు. బొలెరో వాహనం రెడిమిక్స్ ట్యాంకర్ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.ప్రమాదంపై ఇప్పటికే కేసు నమోదు చేశామన్నారు.ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని, సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కర్నూలు ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు, మంత్రాలయం ఎస్సై మల్లికార్జున ఉన్నరు.

## పోరుమామిళ్లలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి నివాసంలో జనగణన-2027 శిక్షణ



## ప్రారంభం

**పోరుమామిళ్ల ఏప్రిల్ 16 (పల్లె వెలుగు)**

జనగణన-2027లో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి నివాసంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డి, వీఆర్వో ఓబయ్యతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ డేటా సేకరణ చేపట్టాలని తెలిపారు. జనగణన శిక్షణ కార్యక్రమం మండలంలో దశలవారీగా కొనసాగనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## సెన్సస్ 2027 స్వీయగణనన ద్వారా ప్రజలందరూ ఐడ నమోదు చేసుకోండి - తహసీల్దార్ పీర్ మున్ని



**బద్వేల్, ఏప్రిల్ 16 (పల్లె వెలుగు)**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుచున్న సెన్సస్-2027కు సంబంధించి బద్వేల్ మండలం ప్రజలందరికి తెలియజేయడమేమనగా 16.04.2026 వ తేది నుండి 30.04.2026 వ తేది వరకు స్వీయ గణన (సెల్ఫ్ - ఎన్యూమరేషన్) చేప ట్టడం జరుగుతుందని, అనగా ప్రజలే నేరుగా వారి యొక్క కుటుంబ సభ్యుల మరియు గృహవసతుల వివరాలను నమోదు చేసుకొనవచ్చును, దానికి సంబంధించి ఎస్ ఈ. సెన్సస్.గౌవ్. ఇన్, వెబ్ సైట్ నందు మీరే స్వయముగా నమోదు చేసుకొని దానికి సంబధించిన స్వీయగణన గుర్తింపు నెంబరును సెన్సస్ గణన అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చిన పుడు స్వీయగణన (సెల్ఫ్ - ఎన్యూమరేషన్ ఐడి) గుర్తింపు నెంబరును వారికి తెలియజేసిన ఎడల సంబంధిత ఎన్యుమరేటర్లు వాటిని పరిశీలించి మీ యొక్క వివరాలను పూర్తి చేయగలరు. కావున అవకా శమును తప్పనిసరిగా ప్రజలందరు వినియోగించుకోవాలని తహసీల్దారు పీర్ మున్ని తెలిపారు.

# లీడర్లను తయారు చేసే కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం





**35 వార్డు అమరావతి మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఆదోని నియోజకవర్గములో పార్టీ పెరుగుదల కోసం, నాయకులకు మనో స్థైర్యాన్ని పెంచడం నిరంతరం కృషి చేస్తున్నారని అమరావతి నగర్ 35వ వార్డు మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు.అందుకు నిదర్శనమే ఈరోజు సియం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం అని ఆమె తెలిపారు.ముందు రోజునే గ్రామస్థాయి, వార్డు స్థాయి లీడర్లుకు మీ వార్డులో లేదా మీ గ్రామములో ఫలానా వ్యక్తులకు సియం రిలీఫ్ ఫండ్ చెక్కు వచ్చినది కాబట్టి మీరు వారింటికి వెళ్లి వారిని వెంటబెట్టుకొని రండి అని ఫోన్ ద్వారా నాయకులకు తెలపడం అనేది ఆదోని చరిత్రలో మొట్ట మొదటి సారి చూస్తున్నామని అంతేకాకుండా ఎమ్మెల్యే పార్థసారథి పక్కన నిలుచుని వారి యోగక్షేమాలు తెలుసుకుని, వార్డు లేదా గ్రామ నాయకుల చేతులమీదుగా చెక్కులు పంపిణీ చేయడమనేది ఆదోని నియోజకవర్గములో బిజెపి నాయకులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడమే కాకుండా గ్రామవార్డు స్థాయిలో నాయకత్వానికి గుర్తింపు వస్తుందని లలితమ్మ తెలిపారు.ఆదోని బిజెపి నాయకులకు ప్రత్యేక గుర్తింపును ఇస్తూ గ్రామవార్డు స్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేయడం ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి క్యాంపు ఆఫీసు నుండి మొదలైందని లలితమ్మ హర్షం వ్యక్తం చేశారు.అమరావతి నగర్ 35వార్డుకు సంబంధించిన రెండు చెక్కుల ద్వారా ఒక లక్షా ఐదువేల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని లలితమ్మ తెలిపారు.వైద్యం చేయించుకున్న తరువాత అవసరమైన బిల్లులు ఎమ్మెల్యే పార్థసారథి క్యాంపు కార్యాలయములో వార్డు పరిధిలోని నాయకులకు అందచేస్తే ఎమ్మెల్యే పార్థసారథి ప్రత్యేక చొరవ తీసుకుని సియం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత డబ్బులు చెక్కుల రూపములో బాధితులకు వచ్చే దానికి ప్రయత్నం చేస్తారని లలితమ్మ తెలిపారు.సియం రిలీఫ్ ఫండ్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు సహాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో బిజెపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్, జనసేన పట్టణ అధ్యక్షులు రేణువర్మ,బిజెపి నాయకులు ఎవి సురేష్, పరుశురాం, నాగేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# మంత్రాలయం, చిలకలడోణ వద్ద రోడ్డు ప్రమాదం 8 మంది మృతి, 12 మందికి గాయాలు





**పల్లెవెలుగు కర్నూల్ జిల్లా క్రైమ్.**

క్షతగాత్రులను పరామర్శించిన కర్నూలు ఎస్పీ కర్నూలు జిల్లా , మంత్రాలయం మండలం, చిలకల డోణ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎమ్మిగనూరులో ప్రాథమిక చికిత్స అనంతరం క్షతగాత్రులను కర్నూలుకు పంపించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం కర్నూలు ఎస్పి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం 12 మంది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తెల్లవారుజామున బొలెరో వాహన డ్రైవర్ నిద్రమత్తులో వాహనం నడపడంతో డివైడర్ దాటి అవతలి రోడ్డు పై కి వెళ్లి అశోక లైల్యాండ్ వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడించారు. మంత్రాలయం దర్శనార్థం బొలెరో వాహనంలో కర్ణాటకకు చెందిన 20 మంది భక్తులు ప్రయాణం చేస్తుండగా, ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ గారు పేర్కొన్నారు. ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రైవర్లు నిద్ర మత్తులో వాహనం నడపకూడదన్నారు. నిద్ర వస్తే ప్రక్కకు వాహనం ఆపి విశ్రాంతి తీసుకోవాలన్నారు. కర్నూలు ఎస్పీ తో పాటు సిఐలు మధుసుధన్ రావు, శివశంకర్, శేషయ్య ఉన్నారు.

# నేటి నుంచి డీజే అనుమతులు రద్దు ఎస్సై రాజకులయప్ప

**వెల్లువెత్తున ఫిర్యాదులతో పోలీస్ శాఖ నిర్ణయం**

**ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తే వాహనాన్ని సీజ్ చేస్తాం**

**గూడూరు పల్లెవెలుగు ఏప్రిల్ 16**



గూడూరు నగర పట్టణంలో శుక్రవారం నుంచి శుభ కార్యక్రమాలకు ఏర్పాటు చేస్తున్న డిజె సౌండ్ సిస్టంకు పోలీసు వారు అనుమతులను రద్దు చేస్తున్నట్లు ఎస్సై రాజా కుళ్లాయప్ప పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివాహ శుభ కార్యక్రమాలకు డీజే సౌండ్ సిస్టం తెల్లవారుజామున 3 గంటల వరకు పట్టణంలోని వీధుల్లో తిప్పుతున్నారన్నారు. అధిక డిజె సౌండ్ కారణంగా పేషెంట్లు, చిన్నపిల్లలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.యువత కూడా ఎక్కువగా మద్యం సేవించి డిజె సౌండ్ కు డాన్సులు వేస్తూ అల్లరి చేస్తున్నారన్నారు. డీజే సౌండ్ కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికుల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి అన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శుక్రవారం నుంచి డిజె సౌండ్ సిస్టం అనుమతిని నిలిపివేస్తున్నామని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తే అట్టి వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్కు తరలిస్తామని వాహన యాజమాన్యాలపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎస్సై రాజాకు ళ్ళాయప్పహెచ్చరించారు.

# ఇంటర్ ఫలితాల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రభంజనం

**విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం**

**పోరుమామిళ్ల, ఏప్రిల్ 16 (పల్లె వెలుగు)**

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపల్ బాల వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో లక్ష్మీ దశర్న470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తాలూకా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది అన్నారు. మరో 45 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి వారి ప్రతిభను చాటారన్నారు. జూనియర్ బైపీసి విబాగంలో భానుప్రియ 455 మార్కులకు గానూ 450 మార్కులు సాధించింది కళాశాల మొదటి స్థానం సాధించింది అన్నారు. ఇక సీనియర్ ఎంపీసీ విభాగంలో జి పవిత్ర 1000 మార్కులకు గానూ 990 మార్కులు సాధించింది తాలూకాలో మొదటి స్థానం సాధించింది అన్నారు. ఆమెతో పాటు మరో 8 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ బైపీసి విభాగంలో ఓ అంజలి 1000 మార్కులకు గానూ 976 చక్కటి ఫలితాలు సాధించి జిల్లాలో అగ్రగామిగా నిలిచినట్లు పేర్కొన్నారు. తమ కళశాలలో చదివి




ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం తరుపున శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గుర్రపు పుల్లపునాయుడు, పివి మోహన్ రెడ్డి, రమణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# దక్షిణ కాశీ – మధ్య కైలాసం –పుష్పగిరి క్షేత్ర వైభవం

**పోరుమామిళ్ల, ఏప్రిల్ 16 (పల్లె వెలుగు)**

ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడప జిల్లాలో, కడప పట్టణానికి సుమారు 14 కిలోమీటర్ల దూరంలో పినాకిని (పెన్నా) నదీ తీరాన వెలసిన పరమ పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరి. ఒకప్పుడు 108 ఆలయాలతో, నిత్య ధూపదీప నైవేద్యాలతో, సంగీత సాహిత్య కళా కేంద్రంగా విరాజిల్లిన ఈ ప్రాంతం నేడు తన ప్రాచీన శిల్పకళా వైభవంతో 'ఆంధ్ర హంపి'గా విరాజిల్లుతోంది. పంచనది సంగమం – మధ్య కైలాసం ఈ క్షేత్రం సమీపంలో పినాకిని,పాపాగ్ని, కుముద్వతి, వల్కల, మాండవి అనే ఉపనదులు పెన్నా నదిలో కలుస్తాయి. అందుకే దీనిని పంచ నదీ సంగమని పిలుస్తారు. ఉత్తర కైలాసమైన వారణాసికి, దక్షిణ కైలాసమైన చిదంబరానికి మధ్యలో ఉండటం వల్ల దీనికి 'మధ్య కైలాసమని' పేరు వచ్చింది. వైష్ణవులు దీనిని 'మధ్య అహోబిలమని' కొలుస్తారు. బ్రహ్మాండ పురాణంలో శ్రీశైలం, ఉజ్జయిని వంటి దివ్య క్షేత్రాలతో సమానంగా పుష్పగిరిని పేర్కొనడం దీని విశిష్టతకు నిదర్శనం. పుష్పగిరి: పేరు వెనుక పురాణ గాథలు పుష్పగిరి అనే పేరు రావడం వెనుక ఆసక్తికరమైన కథలు ప్రచారంలో ఉన్నాయి: అమృత కలశం – హనుమంతుని కొండ: గరుత్మంతుడు స్వర్గం నుండి అమృత కలశాన్ని తెస్తున్నప్పుడు ఇంద్రుడు అడ్డుకున్నాడు. ఆ పోరాటంలో కొన్ని అమృతపు చుక్కలు పినాకిని నదిలో పడ్డాయి. ఆ నీటిని తాగిన వారు యవ్వనవంతులుగా మారుతుండటంతో, సృష్టి క్రమానికి భంగం కలుగుతుందని నారద మహర్షి త్రిమూర్తులకు విన్నవించాడు. వాయుదేవుడు ఆ అమృత గుండాన్ని రాళ్లతో పూడ్చాలని ప్రయత్నించి విఫలం కాగా, చివరికి హనుమంతుడు ఒక పెద్ద కొండను తెచ్చి దానిపై వేశాడు. ఆ కొండ నీటిపై పుష్పంలా తేలడంతో, శివకేశవులు తమ పాదాలతో దానిని అదిమి పట్టి ఉంచారు. అలా ఆ ప్రాంతానికి 'పుష్పగిరి' అనే పేరు స్థిరపడింది. శ్రీరాముని పుష్పార్చన: రావణ సంహారం కోసం వెళ్తున్న శ్రీరాముడు ఇక్కడ వైద్యనాథ స్వామిని పూజించి, ఆ పూజా పుష్పాలను పెన్నా నదిలో విడిచాడు. ఆ పువ్వులన్నీ కలిసి ఒక గిరి (కొండ) వలె ఏర్పడింది. దీంతో దీనికి పుష్పగిరి అని పిలుస్తారని మరొక కథనం. శిల్పకళా వైభవం – చారిత్రక నేపథ్యం పుష్పగిరి చరిత్ర శక సంవత్సరం 3వ శతాబ్దం నుంచే ప్రారంభమైనట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇక్ష్వాకులు, పల్లవులు, చోళులు, రాష్ట్రకూటులు , విజయనగర రాజులు ఈ క్షేత్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చారిత్రక కథనం. ఇక్కడి ఆలయాలపై ఉన్న అద్భుతమైన శిల్పకళా నైపుణ్యం పర్యాటకులను అబ్బురపరుస్తుంది. ప్రముఖంగా త్రికూటేశ్వర, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాల్లోని శిల్పాలు శిల్పుల ప్రతిభకు మచ్చుతునకలు. శ్రీ శంకరాచార్య పీఠం ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైక శ్రీ శంకరాచార్య పీఠం ఇక్కడే ఉండటం విశేషం. ఆదిశంకరాచార్యులు స్వయంగా ఇక్కడ చంద్రమౌళీశ్వర లింగాన్ని పూజించారని, విద్యారణ్య స్వామి శ్రీచక్రాన్ని స్థాపించారని చెబుతారు. ఈ పీఠాధిపతులు నిరంతరం పర్యటిస్తూ ధర్మ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం ఇక్కడి ప్రత్యేక సంప్రదాయం. అస్థికలు మల్లెలుగా మారిన వేళ..... ఒక బ్రాహ్మణ కుమారుడు తన తండ్రి అస్థికలను కాశీలో కలపడానికి వెళ్తూ మార్గమధ్యంలో పుష్పగిరిలో ఆగారు. ఆయన స్నానం చేసి తరువాత వచ్చి చూడగా, అస్థికలు మల్లెపూలుగా మారి కనిపించాయి. ఈ క్షేత్ర మహిమను గుర్తించిన ఆయన ఆ పూలను అక్కడే నదిలో విడిచిపెట్టినట్లు పూర్వీకులు కథలుగా చెబుతారు. నేటికీ ఇక్కడ అస్థికలు నిమజ్జనం చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తుల నమ్మకం. దర్శనీయ ఆలయాలు పుష్పగిరిలో పినాకిని నదికి ఇరువైపులా అనేక ఆలయాలు ఉన్నాయి: నదికి ఎడమవైపు ( కొండపై): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, లక్ష్మీదేవి, సంతాన మల్లేశ్వర,



సాక్షి మల్లేశ్వర, ఆంజనేయ స్వామి ,రుద్రపాద ఆలయాలు. నదికి కుడివైపు (గ్రామంలో): వైద్యనాథ స్వామి, కామాక్షి దేవి, శ్రీ చక్రం, భీమ లింగేశ్వర, త్రికుటేశ్వర మరియు కమలేశ్వర ఆలయాలు. ఉత్సవాలు – రవాణా సౌకర్యాలు ప్రతి ఏటా చైత్ర బహుళ త్రయోదశి నుండి వైశాఖ శుద్ధ సప్తమి వరకు వైద్యనాథేశ్వర స్వామికి, లక్ష్మీ చెన్నకేశవ స్వామికి వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ ఏడాది ఏప్రిల్ 15 నుంచి 24 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 22వ తేదీ రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఎలా చేరుకోవాలి? హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు వంటి నగరాల నుండి వచ్చే వారు కడప రైల్వే స్టేషన్ లేదా బస్సు నిల్దానానికి చేరుకుని, అక్కడి నుండి ఆటోలు లేదా బస్సుల ద్వారా 14 కి.మీ దూరంలో ఉన్న పుష్పగిరిని సులభంగా చేరుకోవచ్చు.

*రచన:*
*బొల్లు రామమోహన్, పోరుమామిళ్ల ,*
*వైయస్సార్ కడప జిల్లా.*

# ముగిసిన ఆటల పోటీలు





**గూడూరు పల్లెవెలుగు ఏప్రిల్ 16**

గూడూరు శ్రీ తిమ్మ గురుడు స్వామి జాతర సందర్భంగా గూడూరు చైతన్య యూత్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి ఎల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మూడు రోజులు ఘనంగా నిర్వహించిన ఆటలు పోటీలు ఆకట్టుకుని అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు గురువారం ముగిశాయని నిర్వాహకులు చైతన్య యూత్ గౌరవ సభ్యులు జి శ్రీనివాసులు టీచర్ రమేష్ ఉగ్ర నరసింహులు ఆచారి శీను వెంకటేష్ అమీర్ వెంకట నరహరి విజయ్ గ్రూప్ గ్రామ పెద్దలు వాల్మీకి సంఘం అధ్యక్షులు పుట్ట భాష్యం బాబు మూలగిరి మద్దిలేటి పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలు క్రితం చైతన్య యూత్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా ప్రతి తిమ్మ గురుడు స్వామి జాతర సందర్భంగా చలివేంద్రాలు సైకిల్ పందెం పరుగు పందెం బ్యాలెన్స్ మోటార్ సైకిల్ పందాలు నిర్వహిస్తూ వారికి బహుమతులు ఇస్తూ వస్తున్నాం అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా సైకిల్ పందెంలో మొదటి బహుమతి పొందిన కోడుమూరు చరణ్ కు కొత్త సైకిలు రెండో బహుమతి మూడు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది పరుగు పందెంలో మొదటి బహుమతి పొందిన ప్యాపిలి మండలం సిద్ధన గట్టు నవీన్ కు 3000 రూపాయలు మెమొంటో రెండో బహుమతి పొందిన చెనగొండ్ల చంద్రకు రెండు వేల రూపాయలు అదేవిధంగా బ్యాలెన్స్ మోటార్ సైకిల్ పందెంలో మొదటి బహుమతి పొందిన పెనగొండ్ల అఖిల్ కు 3000 రూపాయలు రెండో బహుమతి పొందిన గూడూరు మెహబూబ్ కు 2000 రూపాయలు అందించడం జరిగింది అయితే మొట్టమొదటిసారి పరుగు పందెంలో పురుషులతోపాటు కర్నూలుకు చెందిన వెంకటేశ్వరి అనే బిటెక్ విద్యార్థినికి ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి బహుమతిని ఇవ్వడం జరిగింది చివరగా ఎంతో అట్టహాసంగా ఆలంబించిన సాంస్కృతిక కార్యక్రమాలు అర్ధరాత్రి దాకా నిర్వహించి వారికి వ్యక్తిగత బహుమతులు అందించి ప్రోత్సహించడం జరిగింది ఈ సందర్భంగా గూడూరు గ్రామస్తులకు పెద్దలకు పోలీసు వారికి స్థానిక చైతన్య యూత్ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పన్ను చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు : నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరపాలక సంస్థకు సంబంధించి ఆస్తి పన్ను చెల్లింపులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఆస్తి పన్ను చెల్లింపులకు ఏర్పాటు చేసిన 6 ప్రత్యేక కౌంటర్లను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 30 లోపు ఆస్తి పన్నుపై 50 శాతం వడ్డీ రాయితీని వినియోగించుకునే అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. శివారు ప్రాంతాల ప్రజలు కార్పొరేషన్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతాలకు సమీపంలోని సచివాలయాల్లోనే ప్రత్యేక కౌంటర్లలో చెల్లింపులు చేసుకోవచ్చన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయాలు, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయాలు, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ఈ ప్రత్యేక కౌంటర్లు అమల్లో ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో జనరద్దీ, ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.

## వైఎస్సార్సీపీ జిల్లా యువజన విభాగ కార్యదర్శిగా పోతిరెడ్డి రజినీకాంత్ రెడ్డి

**పల్లె వెలుగు -ప్యాపిలి**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా యువజన విభాగ జిల్లా వింగ్ కమిటీ కార్యదర్శిగా పోతిరెడ్డి రజినీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు యువజన విభాగం సమన్వయకర్తలు ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. రజినీకాంత్ రెడ్డి గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, క్షేత్రస్థాయిలో యువతను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం, జిల్లా కమిటీలో ఆయనకు ప్రాధాన్యత కల్పిస్తూ ఈ బాధ్యతలను అప్పగించింది. తన నియామకంపై రజినీకాంత్ రెడ్డి స్పందిస్తూ... తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,పార్టీ అధిష్టానానికి, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్సీపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కనకవీడులో నీటి సమస్యకు తక్షణ పరిష్కారం

**బుట్టా ఫౌండేషన్ సేవలు, గ్రామస్తుల హర్షం**





**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 17**

నందవరం మండలం కనకవీడు గ్రామంలో తీవ్ర నీటి ఎద్దటి కారణంగా గ్రామస్తులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ ప్రజల తరఫున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ శివయ్య శీను , వీరేష్ , ప్రతాప్ శివ కలిసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక కి తెలియజేశారు.గ్రామ పరిస్థితిని తెలుసుకున్న వెంటనే బుట్టా రేణుక సమస్య తీవ్రతను గుర్తించి తన భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ కి వివరించారు. వెంటనే స్పందించిన ఆయన, బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి కనకవీడు గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీటి సౌకర్యాన్ని అందించారు. గ్రామ ప్రజల ఇబ్బందులు గణనీయంగా తగ్గాయి. తాత్కాలికంగా అయినా మంచినీటి సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ అవసరాలను తీర్చినందుకు బుట్టా రేణుక కి మరియు బుట్టా శివ నీలకంఠ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ సేవా దృక్పథంతో ముందుకు వస్తున్న బుట్టా ఫౌండేషన్ కార్యక్రమాలు ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నీటి కొరత నివారణకు చర్యలు తీసుకోండి

**జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు అబ్రహం**



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 16:**

వేసవిలో జిల్లాలో తాగునీటి తలెత్తకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్రహం అధికారులకు విజ్ఞప్తి చేశారు. వేసవి కావడంతో గ్రామాలలో భూగర్భ జలాలు ఇంకిపోయి తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని, ఈ విషయంలో అధికారులు సత్వరం స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతూ ఉందని పేర్కొన్నారు. పైపుల లీకేజీ కారణంగా, భూగర్భ జలాలు ఇంకిపోవడంతో గ్రామంలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతూ ఉందని పేర్కొన్నారు. గతంలో బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరీ ట్యాంక్ నుండి కొత్తపల్లి మీదుగా ఏ కోడూరు గ్రామానికి పైపులైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతూ ఉండేదని గుర్తు చేశారు. గత పది సంవత్సరాలు కారణంగా ఈ పైపులను ద్వారా నీరు గ్రామానికి రావడం లేదన్నారు. ప్రస్తుతం నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్న కారణంగా ఈ ప్రాంతంలో కొత్తపల్లి నుండి గ్రామానికి ఉన్న పైపులైన్లు రోడ్డు అడుగు భాగాన ఉన్నాయని పేర్కొన్నారు. ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు జరిగితే పైపులైన్లు ధ్వంసం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించి, పైపులైను ఇతర ప్రాంతం ద్వారా ఏ కోడూరు గ్రామానికి వచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి గాయత్రీ కి వినతిపత్రం అందజేశామని అబ్రహం పేర్కొన్నారు.

# నేడు శ్రీ తిమ్మ గురుడు స్వామి హుండీ లెక్కింపు

**గూడూరు పల్లెవెలుగు ఏప్రిల్ 16**



గూడూరు పట్టణంలోని శ్రీ తిమ్మ గురుడు స్వామి దేవాలయంలో నేడు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆలయ చైర్మన్ ప్రభాకర్ నాయుడు పేర్కొన్నారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ తిమ్మ గురుడు స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించనున్నామన్నారు.శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ప్రభాకర్ నాయుడు తెలిపారు.

# పోరుమామిళ్లలో జనగణన-2027 శిక్షణ పూర్తి సిబ్బందికి మార్గదర్శకాలు

**పోరుమామిళ్ల, ఏప్రిల్ 16 (పల్లె వెలుగు)**



జనగణన-2027లో భాగంగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ నిర్వహణకు పోరుమామిళ్ల మండలంలో నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ దుదయ భాస్కర్ రాజు ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోరుమామిళ్లలోని శ్రీశక్తి భవన్‌లో మూడు దశల్లో నిర్వహించిన ఈ శిక్షణలో సిబ్బందికి హౌస్ లిస్టింగ్ విధానం, డేటా సేకరణ పద్ధతులు, ప్రభుత్వ మార్గదర్శకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఫీల్డ్ ట్రైనర్లుగా బద్వేల్ జెడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన ఎద్దు జకరయ్య, బి.కొడూరు ఎంపిపిఎస్‌కు చెందిన ఈరి ఆనందం శిక్షణ అందించారు. ఏప్రిల్ 16 నుంచి 25 వరకు మూడు బ్యాచ్‌లుగా జరిగిన ఈ శిక్షణలో నియమితులైన సిబ్బంది పాల్గొని శిక్షణ పొందారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని సూచించారు. జిల్లా పరిపాలన నుంచి జారీ అయ్యే మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ విధులను నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, ఎంపీడీఓ ఉపేంద్ర రెడ్డి, ఏఎస్ఓ సద్దాం హుస్సేన్, ఫీల్డ్ ట్రైనర్లు జకరయ్య, ఆనందం మరియు 45 మంది ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ..జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా బి ధరణి మరియు కే సాయి ధరణి 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించారని అన్నారు. జి పూజిత, టి నవనీత్ కుమార్, ఎస్ అలీషా, పాల్ చక్రధర్ 465 మార్కులు సాధించారని తెలిపారు. ఎస్ వెంకట పవన్ జి నాగేశ్వర్ కె విష్ణువర్ధన్ పి సునందన 464 మార్కులు సాధించారని, మొత్తం మీద 31 మంది విద్యార్థులు 460 పై మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్ ఫౌజియ, సయ్యద్ సన 455 మార్కులకు గాను 451 మార్కులు సాధించారు. కే వెంకట బిందుప్రియ 449 మార్కులు అలాగే ఎం రిజ్వానా, ఎన్ బాల మౌనిక, పి అర్షియా 448 మార్కులు సాధించారు. మొత్తం మీద 14 మంది విద్యార్థులు 445 మార్కులు పైగా సాధించారు. జూనియర్ ఎం ఇ సి విభాగంలో 500 మార్కులకు గాను పవిత్ర అవెంజలిన్ 495 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచారు. మరియు లిఖిత 494 కావ్య కుసుమ 492 సంకీర్తన, చరణ్ 491 మార్కులు సాధించారు.మొత్తం మీద ఐదు మంది విద్యార్థులు 490 పైగా మార్కులు సాధించారు జూనియర్ సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను అత్యధికంగా మయేషా తబసుమ్, కుముదిత 493 మార్కులు సాధించి స్టేట్ టాపర్లు గా నిలిచారు. వివేక్ 486 మార్కులు సాధించారు. మొత్తం మీద నలుగురు విద్యార్థులు 480 మార్కులు పైగా సాధించారు. సీనియర్స్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బి పూజిత , ధరణి లక్ష్మి 989 మార్కులు, డి భాను 987, జి తన్మయి రెడ్డి 986, ఎస్.అస్వక్ 985, ఎస్ అబ్దుల్ వహీద్, వి వెంకట నాగ తేజ,సి మధుసాహితి 982 మార్కులు సాధించారు. మొత్తం మీద ఎంపీసీ విభాగంలో 980 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్ రష్మియా 985, బి మౌనిక 982, కే



సురేష్ 979, ఎస్ ఆయేషా 978, ధనుష్క 976 మార్కులు సాధించారు. మొత్తం మీద 970 కి పైగా మార్కులు 8 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఆర్ పి ఉత్తేజ్ 965, ఎస్ రోషిని 954 మార్కులు సాధించారు. సీనియర్ సిఈసి విభాగంలో 1000 మార్కులకు గాను సి ఎల్ ఆర్ గాయత్రి 950 మార్కులు సాధించారు. ఈ విధంగా అత్యధిక మార్కులకై కృషి చేసిన విద్యార్థులను, కళాశాల అధ్యాపకులను, నాన్ టీచింగ్ సిబ్బందిని కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవరెడ్డి అభినందించారు.

# గుర్తుతెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు

**సైబర్ నేరాల బారిన పడవద్దు.... మరియు వాట్సాప్ మరియు టెలిగ్రామ్ యాప్ లలో వచ్చే ఏపీకె ఫైల్స్ డౌన్లోడ్ చేయవద్దు. ఏటీఎం వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

అపరిచిత వ్యక్తులు, తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దని , ఏటీఎం సెంటర్ ల వద్ద అప్రమత్తంగా ఉండాలని మరియు వాట్సాప్, టెలిగ్రామ్ లలో వచ్చే ఏపీకె ఫైల్స్ ఎట్టి పరిస్థితుల్లో డౌన్లోడ్ చేయరాదని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరం ఉందని (ఈ ఎక్స్:-మా ఏటీఎం కార్డ్ పనిచేయటం లేదు, మా బంధువులు హాస్పిటల్ లో ఉన్నారని అర్జెంట్ గా డబ్బులు అవసరం ఉన్నాయని) ఎవరైనా చెప్పి ఫోన్ పే లేదా గూగుల్ పే చేస్తాం మాకు డబ్బులు ఇవ్వండి అంటే అపరిచిత వ్యక్తులను నమ్మద్దన్నారు. అనుమానం వస్తే వెంటనే డయల్ -100 కి కాల్ చేయండి. అపరిచిత వ్యక్తులు ఫోన్ పే లేదా గుగూల్ పే ద్వార పంపే డబ్బు వారు సైబర్ నేరాల ద్వార పొందిన డబ్బు అయితే మీరు చట్టపరంగా ఇబ్బంది పడతారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న వ్యక్తులతో లేదా దొంగపని చేసిన వ్యక్తులతో లావాదేవీలు చేసిన మీ యొక్క బ్యాంకు ఖాతాలు ఫ్లీజ్ చేయబడతాయి. (అనగా ఎటువంటి లావాదేవీలు మీ అకౌంటు ద్వార జరగబడవు) కావున ప్రజలందరూ ఏటీఎం ద్వారా లేదా బ్యాంకుల ద్వారానే నేరుగా వెళ్ళి లావా దేవీలు జరుపుకోవాలన్నారు. వాట్సాప్ మరియు టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే ఏపీకె ఫైల్స్ ఎట్టి పరిస్థితుల్లో డౌన్లోడ్ చేయకూడదని తద్వారా మీయొక్క మొబైల్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టం సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లడమే కాకుండా మీ యొక్క వ్యక్తిగత సమాచారం కూడా ఇతరులకు వెళ్లే అవకాశం ఉంది. ప్రజలు తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు: ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు. తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు. పని చేయని ఏటీఎం ల వద్ద "అత్యవసరం" ఉందంటూ నమ్మించే వ్యక్తులను నమ్మవద్దు. బ్యాంక్ వివరాలు, ఓటిపి లు ఎవరికీ ఇవ్వొద్దు. అనుమానాస్పద వ్యక్తుల పై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి లేకుంటే డయల్ 100 కి కాల్ చేయండి. ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేయవద్దు అప్రమత్తంగా ఉండండి...సైబర్ మోసం జరిగితే వెంటనే 1930



సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్‌కు కాల్ చేయండి లేదా షష.ఎవఎవతీఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ- లో ఫిర్యాదు నమోదు చేయండి, అనుమానం కలిగితే అక్కడే ఉండి డయల్ 100 కి ఫోన్ కాల్ చేయండి లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు గానీ, జిల్లా సైబర్ క్రైమ్ కార్యాలయంలోని ఇన్స్పెక్టర్ ని సంప్రదించండి. నంద్యాల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇలాంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# ఎకో టూరిజం అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధుల వినియోగం

**అటవీ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టండి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అటవీ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్, ప్రాజెక్ట్ టైగర్ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, ఆత్మకూరు డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అపావు, డీఎఫ్ఓ నాగమునీశ్వరి, డిఆర్ఓ రామునాయక్, సర్వే ఏడీ శ్రీరామ్ మోహన్, డీఎంజీవో వేణుగోపాల్, దేవాదాయ శాఖ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) నిధులను వినియోగించుకోవాలన్నారు. దీనివల్ల పర్యాటకుల రాక పెరిగి, వారికి ఆహ్లాదకర వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. ఈ దిశగా తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశించారు. కృష్ణనందిలో నిర్వహించిన జాయింట్ ఇన్స్పెక్షన్ అనంతరం కొంత



ప్రాంతాన్ని అటవీ భూమిగా గుర్తించినట్లు పేర్కొంటూ, అక్కడ ఉన్న విద్యుత్ కనెక్షన్లను తొలగించి సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని సూచించారు. బ్యాంబూ ప్రాజెక్ట్ అమలుకు హార్టికల్చర్ శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన సహకారం పొందాలని తెలిపారు. బనగానపల్లె మండలం గులాం అలీబాద్‌లో ఫారెస్ట్ యాక్ట్ సెక్షన్ 16 కింద డీకేటీ రద్దు మరియు ఆక్రమణలపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పచ్చర్ల ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి ఇబ్బంది లేకపోయినా, గ్రామ పంచాయతీ చెత్త పారవేత సమస్యపై జిల్లా పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వనరసింహ స్వామి దేవాలయం అభివృద్ధికి అవసరమైన పాత గెజిట్ పత్రాలను సమర్పించాలని దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల్లో అటవీ భూముల వివరాలపై ముగ్గురు డీఎఫ్ఓలు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో




సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆత్మకూరు పరిధిలో రిజర్వ్ ఫారెస్ట్‌గా వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే శ్రీశైలం దేవస్థానం నుంచి రావాల్సిన నిధులను త్వరితగతిన మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ చెక్‌పోస్టులను పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసి భద్రతను మెరుగుపరచాలని, లోతైన అటవీ ప్రాంతాలకు వెళ్లే సందర్భాల్లో సమాచారం పంచుకునే వ్యవస్థను బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాణ్ మాట్లాడుతూ, శ్రీశైలం ముఖద్వారం నుంచి సాక్షి గణపతి ఆలయం వరకు అధిక రద్దీ ఉన్న నేపథ్యంలో రహదారులను వెడల్పు చేయడం, సాక్షి గణపతి ఆలయం వద్ద పార్కింగ్ సౌకర్యాలను విస్తరించడంపై చర్యలు తీసుకోవాలని సూచించారు.

# 152వ రోజుకు చేరిన ఆదోని జిల్లా సాధన రిలే నిరాహార దీక్ష

**రిలే నిరాహార దీక్షలో కూర్చున్న మాల మహానాడు నాయకులు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 152వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం నాయకులు దీక్షాలో చిరంజీవి, అశోక్, దస్తగిరి, వీరేష్, నరేష దీక్ష కూర్చోవడం జరిగింది, ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాసరి గోవిందరాజులు, పగడాల కోదండ, సుభాష్ చంద్రబోస్ దీక్షను ప్రారంభించి ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ




ప్రాంతం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతమని అయితే ఇక్కడి ప్రాజెక్టుల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోవడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు రాజకీయ నాయకుల కుట్రల వల్ల ఈ ప్రాంత ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని మండిపడ్డారు వలసల నివారణలో కూటమి ప్రభుత్వం విఫలమైంది మరియు ప్రతిపక్ష వైసిపి నాయకులు అలాగే ప్రభుత్వ అధికారులు వలసల నివారణపై ఏమాత్రం దృష్టి సారించడం లేదని నాయకులు విమర్శించారు. బతుకుదెరువు కోసం ఇక్కడి ప్రజలు బెంగళూరు, హైదరాబాద్ ముంబై వంటి నగరాలకు వలస వెళ్లి అక్కడ అత్యంత కఠినమైన పనులు చేస్తూ ఆరోగ్యాలను.పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రాణాలను పణంగా పెట్టి జీవిస్తున్న ఈ అనాధ జీవుల సంక్షేమం కోసం, వలసల నివారణ కోసం ఆదోని జిల్లాగా ఏర్పాటు ఒక్కటే మార్గమని ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు ఈ ఉద్యమం ఆగే ప్రసక్తే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, వై పి నాగరాజు, పాస్టర్ జి ఆనంద్ రాజు, సుజ్ఞానమ్మ, గుమ్మల బాలస్వామి, జగన్, పిఎస్ వీరేష్, జై భీమ్ సాయిరాం, జిఎస్ దత్తు, మదిరి హరి, నరేంద్ర యాదవ్, రామాంజనేయులు, రామకృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

**కోసిగి , పల్లె వెలుగు:-**

కోసిగిలోని ఏపీ మోడల్ స్కూల్,లోనూ ప్రభుత్వ జూనియర్ కళశాల,లోనూ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మిడియట్లో ప్రతిభ కనపరిచి తమ సత్తా చాటారు.బుధవారం విడుదలైన ఫలితాల్లో కళశాలల వారిగా ఏపీ మోడల్ స్కూల్లో 59 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 59 మందిగానూ 52 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళశాల ప్రిన్సిపాల్ సుందర్ కుమార్ తెలిపారు. ఇందులో ఎంపీసీ పి. విజయ్ లక్ష్మీ 964/1000 మార్కులు, బైపీసీలో పి. రమాదేవి 930/1000 మార్కులు, సీఈసీలో జె.శారద 932/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఫస్ట్ఇయర్లో ఎంపీసీలో యు.తేజ 431/470 మార్కులు, బైపీసీలో కె.నందిని, కె. ఆర్షియ తబ్సుమ 434/455 మార్కులు. సీఈసీలో కె. అరవింద్ 390/500 మార్కులు సాదించి ప్రథమ స్థానంలో నిలిచారు.కోసిగిలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో ద్వితీయ సంవత్సరంలో 190విద్యార్థులు



పరీక్షలు రాయగా అందులో 144 మంది ఉత్తీర్ణత సాధించి75.8శాతం. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 279 మందికి గానూ 116 మంది ఉత్తీర్ణత చెంది, 41.5శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి తెలిపారు. ఇందులో బైపీసీలో ఎం.రమాదేవి 948/1000, ఎంపీసీ బి. అంజలి 943/1000, పి.జమున సీఈసీ 831/1000, హెచ్ఐసీ 899/1000 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీ సి.మహేష్, ఎం.రాకేష్ 389/470, బైపీసీ లైకా



ఆషిన్ 431/455, సీఈసీ కె. మల్లమ్మ 409/500, హెచ్ఐసీ జి. వీరేష్ 393/500 మార్కులు ప్రథమ స్థానంలో నిలిచారు.అలాగే కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మిడియట్ ఒకేషనల్ ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్ కోర్సులో ఫస్టియర్ 39 మంది, సెకండియర్ 19 మంది లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ షబానా అజ్మీన్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో హంస, బడేబీ 967/1000, ఫస్ట్ ఐశ్వరయ్య 485/500, శరణ్య 481/500. అమృత వర్షిణి 480 /500మార్కులు సాధించారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను పలువురు అభినందించారు.

# నాసిరకం మొక్కజొన్న విత్తనాల వలన నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి ఏఐకేఎస్





**కోసిగి, పల్లె వెలుగు**

కోసిగి మండల రైతు సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట పొలాల్లో రైతుల దగ్గరకు వెళ్లి నా సిపిఐ మండల కార్యదర్శి ఎం గోపాల్. రైతు సంఘం మండల అధ్యక్షులు పి . తాయ న్న మొక్కజొన్న పంటను అడిగి తెలుసుకోవడం జరిగింది. వీరు మాట్లాడుతూ నాసిరకంగా లూజు విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే ఆదుకోవాలి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. మొక్కజొన్న లూజు విత్తనాల వల్ల పలు గ్రామాల్లో విచ్చలవిడిగా మధ్య దళారు లు అమ్ముతున్నారు ఈరోజు విత్తనాలు పంటలు వేయడం వల్ల ఒక ఎకరానికి పెట్టుబడి 60,000 పెడుతున్నారు. కానీ ఒక ఎకరానికి 20 కింటాలు దిగుబడి రావడం వల్ల మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు ఇప్పటికే కోస్గి మండలంలో గత ఖరీఫ్ సీజన్లో భారీ వర్షం వల్ల పత్తి ఉల్లిగడ్డలు చెన్నికాయలు పలు రకాల పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా అప్పుల పాలు అవడం జరిగింది. గతంలో ప్రభుత్వమే మొక్కజొన్న పంటను ఒక క్వింటానికి 2400. రూపాయలు ప్రభుత్వమే ప్రకటించింది. ఈ మొక్కజొన్న విత్తనాలు అమ్మే దళాల కింటానికి 1600. రూపాయలకు రైతుల దగ్గర కొనుగోలు చేసి హైదరాబాద్ ప్రాంతంలో లాభంతో అమ్ముకొని మధ్య దళారులు లబ్ధి పొందుతున్నారు. ఇలాంటి మొక్కజొన్న విత్తనాలు లూజు అమ్మేవా లు పైన ప్రభుత్వం స్పందించి పీడియాక్టివ్ కేసు నమోదు చేసి నష్టపోయిన మొక్కజొన్న రైతులను గుర్తించి ఒక ఎకరానికి లక్ష రూపాయలు చొప్పనా నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం డిమాండ్ చేసింది

# టిడిపి కార్యకర్త మృతదేహానికి నివాళ్లర్పించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 17**





నందవరం మండలంలో నందవరం గ్రామంలో టిడిపి కార్యకర్త బోయ రామాంజనేయులు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.గత వారం రోజుల క్రితం ఆయన అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రి నందు చేరారు. ఆరోగ్యం కుదట పడకపోవడంతో బుధవారం ఆయన తుది శ్వాస వదిలారు.ఆయన మరణంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమైయ్యారు. ఆయన మరణం గ్రామం,టిడిపి శ్రేణుల్లో తీవ్రమైన బాధను మిగిల్చింది.విషయం తెలుసుకున్న టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ ఆయన నివాసానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రామాంజనేయులు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.పార్టీ కార్యక్రమాలలో ఆయన ఉత్సాహంగా పాల్గొనేవాడు అని తెలిపారు.పార్టీ అభివృద్ధికి రామాంజనేయులు చాలా కాలంగా కృషి చేశారని తెలిపారు.మంచి కార్యకర్తను కోల్పోయామని బాధను వ్యక్తం చేశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఈరన్న, చాకలి వెంకటేష్, శ్రీనివాసులు, మల్లికార్జున,పంపయ్య,నరసింహులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో మహిళల రక్షణపై మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ సందేశం

**బద్వేల్ ఏప్రిల్ 16 ( పల్లె వెలుగు)**






